# కర్నూలు । నంద్యాల వార్త

20 సెప్టెంబర్ 2025 శనివారం పేజీలు 4


## మాతా శిశుమరణాలను.. జీరోస్థాయికి తీసుకురండి

– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో మాతా శిశుమరణాలను గణనీయంగా తగ్గించి జీరోస్థాయికి తీసుకు వచ్చేందుకు వైద్య, స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతాశిశు మరణాలపై సమగ్రసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశుమరణాలకు సంబంధించి ఏ ఒక్క మరణం చోటు చేసుకోకుండ ముందస్తుచర్యలు తీసుకోవాలని వైద్య,స్త్రీశిశుసంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం, ఆరోగ్యశిశుసంక్షేమశాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్యసేవలు అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ మాసం వరకు ఒక మాతృమరణం, మూడు శిశుమరణాలు చోటుచేసుకోవడం అత్యంత విచారకరమన్నారు. కేసు మానిటరింగ్ ప్రాపర్‌గా లేకపోవడం, కుటుంబసభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. చెంచుగూడెంలలో ఆరోగ్య కార్యకలాపాలలో ప్రగతి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి అంశంలో ఐవిఆర్ ఎస్, వాట్సాప్, క్యూ ఆర్‌కోడ్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తోందని, వాటి ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తోందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండ గర్భిణీల




రక్తపోటు బరువు, ఆరోగ్యస్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, జిల్లా ఏరియా ఆసుపత్రుల మధ్యరెఫరల్ సిస్టమ్ సజావుగా పనిచేయాలన్నారు. వచ్చే త్రైమాసికంలో ఏ ఒక్క మరణం లేకుండ చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, స్త్రీశిశుసంక్షేమ అధికారి లీలావతి, డిసిహెచ్‌ఎస్ ఓ.లలిత, డిఐఓ సుదర్శన్‌రావు, సంబంధిత మెడికల్‌అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంద రూపాయలకు.. 45 కిలోల ఉల్లి బస్తా ..!

**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

ఆదివారం 21 వ తేదీన కర్నూలు మార్కెట్ యార్డ్ నందు వంద రూపాయలకు ఉల్లి బస్తా (సుమారు 45 కిలోలు) నేరుగా ప్రజలకు విక్రయించబడుననీజాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. 21 వ తేదీన (ఆదివారం) ఉదయ్న 10 గంటల నుండి కర్నూలు మార్కెట్ యార్డ్ లో కూరగాయల మార్కెట్ లోని గోడౌన్ న్నె.7 నందు ఉల్లి బస్తా (సుమారు 45 కిలోలు) 100 రూపాయలకు అమ్మడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ఒక ప్రకటనలో తెలిపారు..ఒక బస్తా 100 రూపాయలకే చాల చౌకగా లభిస్తున్నందున వ్యాపారస్తులు, స్ట్రీట్ వెండర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బజ్జీల కొట్టు వారు, ఎవరైనా నేరుగా వచ్చి మార్కెట్ యార్డు నందు కొనుగోలు చేయవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉల్లిపాయలను కొనుగోలు చేసుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## డబ్బులు డ్రా చేసుకుని వెళ్తున్న రైతులను వెంబడించిన దొంగలు

– బైకు బ్యాగులో ఉంచిన రూ.7 లక్షలను పథకం ప్రకారం కొట్టేసిన దొంగలు

**ఆదోనిటౌన్, సెప్టెంబరు19, ప్రభాతవార్త;**

కౌతాళం మండలం కుంటనహాల్ గ్రామానికి చెందిన రైతులు కురువ మహేష్, శివప్పలు ఫర్టిలైజర్ షాపులో ఎరువులకు డబ్బులు చెల్లించేందుకు ఆదోని పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంకులో రూ.7 లక్షలు డ్రా చేసి, బైకు బ్యాగులో పెట్టుకుని బయలుదేరారు. వారిని దొంగలు బైకుపై అనుసరించారు. బైకును ఆయిల్ మార్చేందుకు దగ్గరలోని మెకానిక్ షాపులో ఉంచగా, వారిని అనుసరించిన దొంగలు ఆ బైకు వద్దకు వెళ్లి బ్యాగులో ఉన్న రూ.7 లక్షలను కొట్టేసి పారిపోయారు. ఆలస్యంగా గమనించిన రైతులు అక్కడి సీసీ కెమెరాలను పరిశీలించారు. తమ బైకును ఇద్దరు దొంగలు బైకు ద్వారా వెంబడించారని తెలుసున్నారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయాన్ని పోలీసులకు తెలిపారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఉల్లిని అమ్మటానికా.. డంప్ యార్డ్‌కు.. పంపటానికా..!?

- విఫలమైన అధికారులు..
- మురిగిన ఉల్లి.. ఎక్కడ పడితే అక్కడ ..!
- ప్రతి షెడ్లోనూ ఉల్లి నిలువలు
- ఖాళీ చేయించలేని పరిస్థితి

**రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అనే.. మాటలు కేవలం వినటానికి రాయటానికి మాత్రమే బాగున్నాయి. 90 రోజులు రైతు పట్టుదల, కృషి చెమటోడ్చి, పంటలు పండిస్తే వారికి సరియైన ధర లేక పండించిన పంటకు విలువ లేకుండా పోయింది. కానీ గత కొన్ని రోజులుగా ఉల్లి అకాల వర్షాలకు పంట దెబ్బతిని రైతు విలవిలలాడుతుంటే, ప్రభుత్వము తీసుకున్న మద్దతు ధర చర్యపై అంతో ఇంతో రైతులు ఉల్లిని మార్కెట్లకు తీసుకురావడం జరుగుతుంది. మద్దతు ధర ప్రకటించకుండా ఉంటే రైతులు ఎక్కడ వేసిన పంటని అక్కడే వదిలి వెళ్ళే పరిస్థితి.. అక్కడక్కడ ఉల్లిని అంటించిన దాఖలాలు లేకపోలేదు. కానీ మార్కెట్ యార్డ్ నందు మార్క్ఫెడ్ వాళ్ళు కొనుగోలు చేసిన ఉల్లిని బయటికి పంపలేక నేరుగా ప్రజలకు అమ్మలేక పూర్తిగా విఫలమయ్యారు. ఈ కోణంలోనే జాయింట్ కలెక్టర్ రెండు రోజులకు ఒకసారి మార్కెట్ యార్డ్ కు సెలవు ఇచ్చినా కూడా నిలువ చేసిన ఉల్లిని అటు, అధికారులు ఇటు మార్క్ఫెడ్ వారు పూర్తిగా విఫలం చెందారని రైతులు ప్రజలు పెద్ద ఎత్తున వాపోతున్నారు.**





**కర్నూలు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

ప్రధానంగా రెండు రోజులు సెలవు ప్రకటించిన కూడా ఉల్లి షెడ్లు ఖాళీ చేయించలేక అధికారుల వైఫల్యం చెందారు. గురువారం శుక్రవారం మార్కెట్ యార్డులో నిలువచేసిన ఉల్లిని అటు వినియోగదారులు ఇటు మార్క్ఫెడ్ వారు ఉల్లిని బయటికి పంపించేసి షెడ్లు ఖాళీ చేయించవలసిందిగా అధికారులు ఆదేశాలు పంపినా కూడా ఉల్లిని బయటికి పంపలేక మురిగిన ఉల్లిని డంపింగ్ యార్డ్ కు చేర్చే లేక ఎక్కడపడితే అక్కడ ఖాళీ స్థలం దొరికితే అక్కడ పారవేయడం జరుగుతుంది. పారవేసిన ఉల్లి సంచులను చాలావరకు బాగున్న వాటిని ప్రజలు వెళ్లి తెచ్చుకోవడం జరిగిన దాఖలాలు చాలా ఉన్నాయి. బాగున్న ఉల్లిని కూడా డంపింగ్ యార్డ్ కి తరలించిన సంగతి ప్రజలు గమనించి అక్కడికి వెళ్లి కూడా ఆటోలలో తెచ్చుకున్న సంగతి తెలిసిందే. మురిగిన ఉల్లిని డంప్ యార్డుకు కాకుండా రింగ్ రోడ్డుకు ఆనుకొని నంద్యాల బైపాస్ రోడ్ లో ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారని నిక్కచ్చిగా తెలుస్తుంది. ఈ విషయంలో మార్క్ఫెడ్ వాళ్లు పూర్తిగా విఫ్లమయ్యారని మార్కెట్ యార్డ్ కు వస్తున్న ప్రతి ఒక్కరూ అంటున్నారు. గత మూడు రోజుల కిందట స్వచ్ఛందంగా ప్రజలు మార్కెట్ యార్డ్ లోపలికి వచ్చి ఇష్టానుసారంగా ఉల్లిగడ్డల సంచులు ఎత్తుకెళ్లినారు. చాలా వరకు అధికారులు నిలువరించలేకపోయారు. తర్వాత నిదానంగా విషయం తెలుసుకొని గేట్లు బంద్ చేసి కొంతమేర నిలపగలిగారు. కానీ అధికారుల ఎదురుగనే ప్రజలు స్వచ్ఛందంగా తీసుకపోతున్న కూడా నోరెత్తి వారిని నిలువరించక చూస్తూ ఉండిపోయారు. అయితే శనివారం మార్కెట్ యార్డ్ కు రైతులు తీసుకురావడం జరుగుతున్న విషయం విచిత్రమే కానీ, ముఖ్యంగా చాలా వరకు ప్రతి షెడ్ లోనూ ఉల్లి నిల్వలు మురుగు పట్టి నీరుగారి ఉల్లి దుర్వాసన వస్తుంది. యార్డుకొచ్చిన వారికి కంపు వాసన భరించలేక ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకని ఇలా ఉంటే అందరూ రోగాలను బారినపడే అవకాశం లేకపోలేదని వ్యాపారస్తులు రైతులు ప్రజలు అంటున్నారు.

## వార్తకు స్పందనతో.. తనిఖీ చేసిన డీఈవో

: మోడల్ స్కూల్ సిబ్బందిపై డీఈవో ఆగ్రహం

: జిల్లాలో అనుమతులు లేని నవోదయ సెంటర్లపై చర్యలు





**గోనెగండ్ల, సెప్టెంబరు,19, ప్రభాతవార్త:**

మోడల్ స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి ఇంత ఆజాగ్రత్తగా ఉంటే ఎలా పరిసరాలలో పాములు,తేళ్లు తిరడగం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కాదా అంటు డీఈవో శ్యాముల్ పాల్ గోనెగండ్ల మోడల్ స్కూల్ సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం జిల్లా మోడల్ స్కూల్ కన్వీనర్ ఈరన్నరావు, మద్యహ్నం డీఈవో శ్యాముల్‌పాల్ వేరువేరుగా పాఠశాలను తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం జిల్లా మోడల్ స్కూల్ కన్వీనర్ ఈరన్న రావు పాఠశాలలోని సిబ్బందితో విచారణ చేశారు. పాఠశాలలోని గదులలో పాములు,తేళ్లు తిరుగుతున్నట్లు విచారణలో తెలిసింది. అలాగే ఒక గదిలో డబ్బిలాలు ఉన్నట్లు ఆయన గుర్తించి ఫోటోలు తీసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న నిర్లక్ష్యంకు కారణాలను నివేధిక రూపంలో జిలా అధికారులకు అందజేస్తామన్నారు. మద్యహ్నం మోడల్ స్కూల్‌ను డీఈవో శ్యాముల్ పాల్ తనిఖీ చేశారు.

• వివరాలు 2లో

## నంద్యాల టిడిపి అధ్యక్ష పదవికి.. భూమా వారసులకేనా..!?

: అదిష్టానము దృష్టింలో భూమా బ్రహ్మం.జగత్‌లు?

: అధ్యక్ష పదవికి భూమాబ్రహ్మం సుముకంగా లేరటా..?





**నంద్యాల, సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో తెలుగు దేశం పార్టి అదికారము చేపట్టిన పిదప జిల్లా అద్యక్ష పదవికి చాలా గిరాకి పెరిగింది. రాజకీయ పార్టిలు సంస్థాగతంగా ప్రతి జిల్లాకు అద్యక్షులను నియమించడము అనవాయితి. ఏ పార్టి అయిన జిల్లా అద్యక్షులను నియమి కుంటుంది . అయితే తెలుగు దేశం అదికార పార్టికి కాబట్టి డిమాండు అదికముగా ఉంటుంది. అందులో బాగంగా తెరపై చాలా మంది అశాహులు ఎంట్రీ అయ్యారు అయితే అదిష్టానము మాత్రము భూమా వారసుల వైపు మెగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికల వరకు నంద్యాల జిల్లా అద్యక్షులుగా మల్లెల రాజశేఖరు ఉండేవాడు.అయితే పార్టి అయనకు వేరొక పదవి కట్టబెట్టింది. దీనితో తిరిగి అదిష్టానము పార్టి అద్యక్షులు రెండు జిల్లాలు కర్నూలు నంద్యాల ఎన్నిక అనివార్యమైంది. దీనితో నంద్యాల అద్యక్షుని రేసులో చాలా మంది ఉన్నారు.అందులో బాగంగా ప్రముఖ లాయరు తాతిరెడ్డి తులశిరెడ్డి యన్‌యండిఫిరోజ్, అలాగే భూమా అత్మగాద చెప్పపబడుతున్న ఎవి సుబ్బారెడ్డి అలాగే దర్మవరపు సుబ్బారెడ్డి అలాగే గోగినేని నరసింహరావు, తిరిగి తనకే ఇవ్వాలని మల్లెలరాజశేఖరు కూడా లైనులో ఉన్నట్లు సమాచారము. దీనితోఅదిష్టానము ఈ అద్యక్ష రేసులో ఉన్న వారిపై ప్రత్యేక నిఘాపెట్టింది. అయితే ఈ రేసులో ఉన్న వారిలో ఒకరికి ఇస్తే మరొకరు పనిచెయ్యరు ఈ విషయాన్ని అదిష్టానము గుర్తించారు..నిన్నటి వరకు వచ్చే వారమని చెప్పిన పార్టి నేడు దానికి వాయిదా వేస్తు అసెంబ్లీ సమావేషాల అనంతరము రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాఅన్నింటికి అద్యక్షులను నియమించాడానిక కసరత్తు చేస్తుంది అందులో బాంగా త్రిసభ్య కమటిని ఏర్పాటు కూడా చేసింది. ఈ కమిటి రాపోర్టును కూడా అదిష్టానము అందచేసినట్లు సమాచారము.అయితే ఉన్నట్లుండి అదిష్టానము దృష్టి భూమా వారసులపై పడింది. దీనితో తేరపైకి భూమా వారసులు మాజీ యంయల్‌ఎ భూమా బ్రహ్మనం దరెడ్డి, అలాగే స్వర్గీయ భూమానాగిరెడ్డి సొంతకుమారుడు యువనేత భూమా జగత్ విశ్యాతరెడ్డిపై పడింది.దీనితో నంద్యాలలో ఈ అద్యక్ష ఎన్నిక ఒక హాట్ టాపిక్‌గా మారింది. అందులో బాగంగా గత వారం రోజుల క్రితము భూమా జగత్ నంద్యాలల్లో ఉన్నటుండి ప్రత్యక్షమై ప్రెస్‌మిట్ పెట్టారు. అందులో బైరెడ్డి సిద్దార్థరెడ్డిపై నిప్పులు చెలరేగారు. అక్కడ కూడా అద్యక్ష ఎన్నిక ప్రస్తావన రావడముతో పార్టి ఏ నిర్ణయం తీసుకున్న మేము కట్టుబడి పని చేస్తామని ఏ పదవి ఇచ్చిన దానికి న్యాయం చేయడము మా తండ్రి కాలంనుండి వస్తుంది. అదే పందాలో మేము ముందుకు వెళ్లతామని చెప్పారు. అయితే ఈ పదవి ఎవరికి ఇస్తే బాగుటుందని పార్టి తర్జనబర్జనపడుతుంది. అయితే గత ఎన్నికల సమయం లో చివరి వరకు నంద్యాల అసెంబ్లీ టికెట్టు భూమా బ్రహ్మనందరెడ్డికి అంటు ప్రచారము సాగింది.అయితే చివరి నిమిషములో టికెట్టు ఫరూక్ ఇచ్చారు. దీనితో భూమా కొంత వరకు అలక వహించారు దీనితో పార్టి అయనను బుజ్జగించింది. దీనితో మెత్తబడ్డ భూమా పార్టి అదేశాల మేరకు ఫరూక్ విజయానికి కృష్టి చేశారు. అనంతరము పార్టి అయనకు సముచిత స్థానము కల్పిస్తుందని ప్రచారము చేశారు.అయితే అయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తుందని అయన అబిమానులు అంటున్నారు.దీనికి పార్టి కూడా సమ్మతితోనే ఉన్నట్లుసమాచారము. ఇలాంటి తరుణంలో జిల్లా అద్యక్ష ఎన్నిలక అనివార్యము అయింది.

## పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులపై.. శ్రద్ధ చూపండి

: వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలి..

: రూఫ్ లెవెల్ లో ఉన్న ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

అర్జీదారులు సంతృప్తిచెందేలా పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి పిజిఆర్‌ఎస్, పారిశుధ్య నిర్వహణ, ఉల్లి ఎన్యూమరేషన్, యూరియా సరఫరా, హౌసింగ్, ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ ల ఏర్పాటు కొరకు భూమి గుర్తింపు తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ను సీరియస్ గా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉన్నత స్థాయిలో ఈ అంశంపై సమీక్ష జరుగుతోందన్న విషయం గుర్తించుకోవాలని సూచించారు. పిజిఆర్‌ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..సమస్య పరిష్కారం చేస్తూ అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్మెంట్ ను అర్థమయ్యే రీతిలో ఇవ్వాలని సూచించారు...పిజిఆర్‌ఎస్ కి సంబంధించి కాల్ సెంటర్ ద్వారా అర్జీ దారుల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ బాగా లేదని, ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా వినాలని సమస్యను పరిష్కరించిన తరువాత ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ ద్వారా అర్జీదారునికి పంపించి, ఫోన్లో మాట్లాడాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వీడియో కాన్ఫరెన్స్ నాటికి పిజిఆర్‌ఎస్ కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ లో పురోగతి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. వర్షా కాల పరిశుభ్రత కు సంబంధించి డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలన్నారు.. డ్రైన్ లను క్లీన్ చేయాలన్నారు.. ఫాగింగ్ ఆపరేషన్, పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ లను శుభ్రం చేయించాలన్నారు.. వాటర్ క్వాలిటీ టెస్టింగ్ కార్యక్రమాలను చేయాలన్నారు.. ఫ్రైడే రోజు డ్రై డే నిర్వహించాలన్నారు.జిల్లాలో ఏవైనా పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఏ స్థితిలో ఉన్నాయో సంబంధిత శాఖల ఇంజనీర్ లతో వెరిఫై చేయించాలని, ఒకవేళ భవనం శిథిలమైన స్థితిలో ఉంటే వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు.. హౌసింగ్ కి సంబంధించి రూఫ్ లెవెల్ లో ఉన్న 1565 ఇళ్లను వారం లోపు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోనెగండ్ల, పత్తికొండ, ఓర్వకల్లు, కోసిగి తదితర మండలాలు ఇళ్ళ నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నాయన్నారు..వచ్చే వీడియో కాన్ఫరెన్స్ నాటికి ఇళ్ల నిర్మాణాలలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటి పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని అర్బన్, ఎమ్మిగనూరు రూరల్, అర్బన్ లో ఎక్కువ పెండింగ్ ఉందని, త్వరితగతిన వీటి వెరిఫికేషన్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాత కోసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎర్లీ ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట కి ఎన్యూమరేషన్ ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని, పెండింగ్ లో ఉన్న మండలాలు త్వరితగతిన పూర్తి చేసి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు... పెండింగ్ లో ఉన్న ఈ క్రాప్ బుకింగ్ కూడా పూర్తి చేయాలన్నారు.. యూరియా పంపిణీకి సంబంధించి సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. యూరియా రిక్వైర్మెంట్ ఉన్న చోట సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. జిల్లాలో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేకుండా.. ఎర్రమట్టి తరలింపు..!

- గ్రావెల్ తరలించే వాహనాలతో దెబ్బతిన్న ఇరిగేషన్ రహదారులు
- చర్యలు తీసుకుంటా - తాహశీల్దార్ వివరణ




**కోడుమూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ః**

కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఉన్న సహజ వనరులను కొల్లగొట్టుతున్నారు. నాడు వైసీపీ నేడు టీడీపీ పాలనల్లో కూడా అదే తరహాల్లోనే వ్యవహరిస్తూ ఎర్రమట్టిని అనుమతుల్లేకుండా తరలిస్తూ సొమ్ముచేసుకోవడం గమనార్హం. అయితే ఎర్రమట్టి తరలింపుపై ప్రభుత్వం నిషేదం విధించినప్పటికీ ఆ నిబంధనలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యావన్న విమర్శలు కూడా గుప్పుమంటున్నాయనేది సర్వత్రావ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏ .. పార్టీ అధికారమోస్తే ఆ పార్టీల నాయకుల సరిహద్దుల దగ్గర ఉండే ఎర్రమట్టి కొండలపై పడడంతో నేడు ఆ కొండలన్నీ క్రమంగా కరిగిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. ఇలాంటి తరలింపులను అడ్డుకోక పోతే ఖనిజ సంపదలు కనమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయనేది సర్వత్రావ్యక్తం అవుతోంది. ఇలా ఎవరికీ వారు ఆదాయ మార్గాలకు ఎర్రమట్టిని వినియోగించుకుంటే సహజ వనరుల జాడలు కనమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయి. దీంతో సహజ వనరులు హరించిపోతే వాతావర్ణ సమతుల్యంపై కలిగే మార్పులను ఏ ఒక్కరూ గుర్తించులేక పోతున్నారు. సహజవనరులను కాపాడాల్సిన ఇటు మైనింగ్, అటు రెవెన్యూ అధికారులు నామ మాత్రంగా కూడా చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులే అటు వైపు వెళ్లక పోవడంతో ఎర్రమట్టి కొండలు,తిప్పలు అక్రమార్కుల చేతిలో కరిగిపోతున్నాయి. ఇలా మండలంలోని చిల్లబండ, క్రిష్ణాపురం,బయన్‌దొడ్డి గ్రామాలల్లో ఎర్రమట్టికి ఎలాంటి అనుమతుల్లేకుండా యథేశ్చగా తరలించుకుపోతున్నారు. ఇలా అడ్డుఅదుపుల్లేకుండా ఎర్రమట్టిని తరలించే వాహనాల రాకపోకలకు రహదారులు భారీగా దెబ్బతింటున్నాయి. వీటికి నిదర్శనంగా మండలంలోని బయన్‌దొడ్డి గ్రామ సమీపంలో ఉన్న ఎర్రమట్టి తిప్ప నుంచి గాలిమరులను ఏర్పాటు చేసిన చోటుకి భారీ వాహనాలతో ఇరిగేషన్ కాల్వల రహదారుల మార్గాన తరలిస్తున్నడమే ఇందుకు నిదర్శనంగా మారింది. ఇలాంటి వాహనాల తరలింపు వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతిన్నడంతో ఆ మార్గాన ప్రతి రోజు నీటి పారుదలపై పర్యవేక్షణ చేయాల్సిన నీటి పారుదల అధికారులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నా... వాటి గురించి నీటి పారుదలు ఏ ఒక్కరూ కూడా నోరు విప్పలేక పోతున్నారు. అంతే గాక వీటి వల్ల కాలువల రహదారులు దెబ్బతింటున్నాయన్న విషయాన్ని వారి పై అధికారులకు సమాచారం ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడడం శోచనీయం.

**అనుమతుల్లేనిదే గ్రావెల్‌ను తరలిస్తే చర్యలు తీసుకుంటా ః** ఎర్రమట్టిని అనుమతుల్లేకుండా తరలిస్తే చర్యలు తీసుకుంటామని కోడుమూరు తాహశీల్దార్ నాగ రాజు హెచ్చరించారు. మండలంలోని చిల ్లబండ గ్రామ సరిహద్దులో ఉన్న ఎర్రమట్టి కొండకు మాత్రమే అనుమతులిచ్చామన్నారు. కోడుమూరు నుంచి వెల్దుర్తికి వెళ్లే మార్గంలో ప్రభుత్వ పరంగా జరిగుతున్న రహదారులకు మాత్రమే గ్రావెల్ తరలింపుకు అనుమతులున్నాయన్నారు. అనుమతుల్లేకుండా ఎర్రమట్టిని ప్రైవేట్ సంస్థలకు తరలింపు చేయరాదని, అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని బయన్‌దొడ్డి గ్రామ సమీపాన ఉండే ఎర్రమట్టి తిప్ప నుంచి తరలించే మట్టికి అనుమతుల్లేవన్నారు.అక్కడ నుంచి ఎర్రమట్టిని తరలిస్తున్నారన్న సమాచారాన్ని తాహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా అలాంటి తరలింపును వెంటనే అడ్డుకోవడమే గాక వాటిపై

## మెడికల్ కళాశాలపై నిజాలు మాట్లాడితే అక్రమ అరెస్టులు చేస్తారా?

: త్వరలో ప్రజలకు నిజాన్ని చూపిస్తాం-వైకాపా నాయకులు

**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :**

నంద్యాలలో వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి పేద విద్యార్థుల కోసం కృషి నంద్యాలలో మెడికళాశాల నిర్మాణానికి కృషి చేశాని వైకాపా నాయకులు తెలిపారు.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు శుక్రవారం మెడికల్ కళాశాల వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించడం బాధాకరమని వైకాపా నాయకులు పేర్కొంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుదేశంనాయకులు మెడికల్ కళాశాల లేదంటూ ప్రచారం చేస్తున్నారని, అక్కడ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, వారిని ఇబ్బందిపెట్టవద్దని పోలీసులు చెప్పారని వైకాపా నాయకులు పేర్కొంటున్నారు.మాజీ మంత్రులు ఏమో కళాశాల లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కళాశాల ఉన్నదని నిరూపిస్తామంటూ కళాశాల వద్దకు వెళ్తుంటే అరెస్టు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీ కరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ జరుగకుండ అడ్డుకుంటామని వైకాపా నాయకులు తెలియజేశారు.



# రిజిస్ట్రేషన్‌లో లోపాలను సరి చేయాలంటూ దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్..!

– రెండు రోజుల పాటు నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు..
– ప్రభుత్వ ఆదాయానికి గండి..

**కోసిగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ శాఖలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను సరి చేయాలంటూ కోరుతూ దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ చేపట్టారు.. దీంతో జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.. ముఖ్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన కార్డుప్రైమ్ 2.0 పద్ధతిలో గల లోపాలను సరిచేయాలంటూ పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ రాష్ట్ర దస్తావేజు లేఖర్లు 19, 20 తేదీలలో పెన్‌డౌన్ నిరసన కార్యాక్రమాన్ని చేపట్టారు. డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ ఆధార్, మొబైల్ ఓటీపీలు సరిగా రాకపోవడం వల్ల ఆస్థి రిజిస్ట్రేషన్‌లు జాప్యం అవుతున్నాయని తెలిపారు. ఓటీపీలు ఆలస్యంగా రావడంతో కక్షిదారులకు వాటిని చెప్పేందుకు భయపడుతుండడంతో ప్రజలు, రైతులు, ఇతర వాణిజ్య వ్యాపారులు లేఖర్ల సమయాన్ని వృధా చేసుకోవాల్సి వస్తోందని వాపోయారు..



**ప్రభుత్వానికి వ్యతిరేకులు కాము :-**
రిజిస్రేషన్ శాఖలో జరుగుతున్న కార్డు ప్రైమ్ కు దస్తావేజు లేఖర్లు వ్యతిరేకం కాదని, ప్రభుత్వానికి సహాయకులుగానే పనిచేస్తామని అయితే విధానాల్లో మార్పు అవసరమని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన విధానాలు ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తులు రిజిస్ట్రేషన్లు, కార్డ్ ప్రైం సాఫ్ట్‌వేర్ సాంకేతిక లోపాలు వల్ల దస్తావేజులు తయారీ చేయడంలో జఠిలమవుతున్నాయని దీంతో చాలా ఆలస్యం జరుగుతుందని తెలిపారు. దీని వల్ల ప్రత్యక్షంగా దస్తావేజు లేఖర్లు, పరోక్షంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.. ఈ విధానాల్లో మార్పు అవసరమని, రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ శుక్ర, శనివారం రెండు రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టారు.

**ఈ ఎంట్రీలో ఎడిట్ ఆప్షన్‌తో కష్టాలు:-**
కార్డు ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్‌లోని లోపాల కారణంగా స్టాంపుల సీరియల్ నంబర్లు ఎంట్రీ కష్టతరం అవుతోందని, ఎంట్రీలో చిన్న తప్పదం జరిగినా వాటిని సరిచేసుకునేందుకు ఎంట్రీలో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో కొత్త స్టాంపులు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు.. అలాగే వృధ్దులకు బయోమెట్రిక్ చేతి వేలి ముద్ర, ఐరిస్(కంటి గుర్తు)గుర్తింపు పనిచేయక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఒకే సర్వే నంబర్‌లోని భూమిని ఇద్దరికి లేదా అంతకంటే ఎక్కువ మందికి ఒకేసారి రిజిస్ట్రేషన్ చేయలేక పోవడం పెద్ద సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమస్యలు తక్షణమే పరిష్కారించకపోతే రిజిస్ట్రేషన్ పనులు మరింత ఆలస్యం అవుతాయని భవిష్యత్తులో ఇలాంటి సమస్యల పరిష్కారానికి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని దస్తావేజు లేఖర్లు తెలుపుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ బజారికి వినతి పత్రం అందించారు. ఈ పెన్‌డౌన్ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు నరసింహమూర్తి, కాత్యా వెంకటేశ్వర్లు, జేరుబండి నరసింహులు, వీరరాఘవులు, వగ్గా ఆంజినేయులు, పాల్గొన్నారు.

## నంద్యాల టిడిపి అధ్యక్ష పదవికి.. భూమా వారసులకేనా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** రానున్న రోజుల్లో పంచాయితీ, మండలపరిషత్, మున్సుపల్ ఎన్నికలను ఫేస్ చేయాలి.ఇందుకు సమర్థుడైన నాయకుడు అవసరము.అలాగే అందరిని కలుపుకు పోయే నాయకుడు కావాలి,అందుకే అదిష్టానము భూమా బ్రహ్మానందరెడ్డివైపు మొగ్గు చూపుతున్నారు. అయితే అయన అ పదవి వద్దని చెబుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. దీనితో యువనేత భూమా జగత్‌కే అ పదవి వరించనున్నట్లు తెలుస్తోంది.జగత్ అయితే దౌర్యంగా ముందుకు పోతాడని అలాగే వైసిపి పార్టి నాయకులుకు దీటుగా సమాదానము కూడా ఇవ్వగల సత్తా ఉందనే అలోచనతో అదిష్టానము బ్రహ్మం కాదంటే భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి వైపే ఉన్నట్లు తెలుస్తోంది.సమావేశాల అనంతరము ఏమి జరుగుతోంది చూద్దాం?

## వార్తకు స్పందనతో.. తనిఖీ చేసిన డీఈవో

**(మొదటి పేజీ తరువాయి ) :** పాము కాటుకు గురైన స్వీపర్ కృష్ణవేణమ్మతో మాట్లాడారు.తనకు పాము కరచిందని వైద్యం చేయించుకున్నానని ప్రస్తుతం ఆరోగ్యం బాగుందని ఆమె డీఈవో కు తెలిపారు. అనంతరం పాఠశాల చుట్టు ఉన్న ముళ్ల పొదలను,పిచ్చిమొక్కలను పరిశీలించారు.వీటిని వెంటనే తొలిగించాలని వాటికి ఆయ్యే ఖర్చును బిల్లు రూపంలో ఇవ్వాలని నిధులను విడుదల చే స్తామన్నారు.పనులు త్వరితంగా చేపటాలని పాఠశాల సిబ్బందిని పాఠశాల ఛైర్మన్‌ను ఆదేశించారు.బుధవారం సంఘటనకు సంబందించిన వివరాలను పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గౌస్‌ను అగిడి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో తాగునీటి సమస్య లేకుండా కొళాయిల మర్మత్తు చేయించాలని ఆదేశించారు. విద్యార్థి సంఘం నాయకులు మునిస్వామి పాల్గొన్నారు.

**ః-నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తప్పువు-ః** శ్యాముల్ పాల్, డీఈవో. జిల్లాలోని నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తప్పవని డీఈవో శ్యాముల్‌పాల్ అన్నారు.ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నరని కోచింగ్ సెంటర్‌ల నిర్వహాకులపై అగ్రహం వ్యక్తం చేశారు.అందులో బాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు లోని పలు నవోదయ కోచింగ్ సెంటర్‌లను తనిఖీ చేశామన్నారు.ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నట్లు రికార్డు పెట్టి కోచింగ్ సెంటర్లలో విద్యార్థులు ఉంటున్నారని తెలిపారు.అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల వల్ల విద్యార్థులకు పాఠశాల తరగతులు లేకుండా పోతున్నాయని అన్నారు.అందుకు గాను నవోదయ కోచింగ్ సెంటర్‌లపై చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు.

## భారీ వర్షాల వలన నష్ట పోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ ధనుంజయ్య మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న పంటను అత్యధిక మోతాదులో రైతులు సాగు చేశారని తెలిపారు. యూరియా రైతులకు కావాల్సిన మోతాదులో అందుబాటులో లేదన్నారు. అధిక వర్షాల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు మాబాష, ఉపాధ్యాక్షులు రాముడు, నల్లకాల్వ రామచంద్రుడు, బి.మహెబుబ్‌బాష, సి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వీరన్న, సహాయ కార్యదర్శిలు కృష్ణమోహన్, నాగన్న, అస్రప్‌అలి, కిరణ్‌కుమార్‌లను కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పంట వివరాలు సమగ్రంగా నమోదు చేయించుకోవాలి..

– పంట నమోదును పరిశీలించిన ఏవో వరప్రసాద్..



**భూంపల్లి(కోసిగి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** రైతుల పంట వివరాలు సమగ్రంగా నమోదు చేయించుకోవాలని ఇందుకోసం క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని వ్యవసాయాధికారి డాక్టర్ వరప్రసాద్ అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని చిన్న, పెద్ద భూంపల్లి గ్రామాల రైతు పొలాలను సందర్శించారు.. ఈ-క్రాప్ బుకింగ్ కార్యక్రమం అమలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతుల వివరాలు సకాలంలో నమోదు అయ్యేలా కృషి చేయాలన్నారు.. రైతుల పంట వివరాలు సమగ్రంగా నమోదు అయితే భవిష్యత్తులో పంటల అంచనాలు, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా రైతులకు చేరుతాయన్నారు. సెప్టెంబరు చివరి నాటికి ఖరీఫ్‌లో రైతులు పండించిన పంటలను తప్పని సరిగా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు.. రైతులు పండించిన ఉల్లిగడ్డల పంటను ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.1200లు చొప్పున మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు..ఉల్లిగడ్డ కోసిన రైతులు పంట నమోదు ధ్రువీకరణ పత్రం తీసుకుని మార్కెట్కుఉ వెళ్లాల్సి ఉంటుందన్నారు.. అంతేకాక పంట నష్టం పంటల బీమా వర్తించాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు జగతప్ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా సమానత్వమే మనలక్ష్యం

– జాతీయ, రాష్ట్ర మాలమహానాడు నాయకులు



**ఆల్లగడ్డ. సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** మాలమహానాడు నూతన కమిటీ నియామక కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలో రాష్ట్ర నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మాలమహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తలపాక వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల ఐక్యత బలోపేతం కోసం కృషిచేస్తామని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా కలిసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. నంద్యాల జిల్లా ఇంచార్జీ బక్కవాళ్ళ చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రెటరీగా యర్రమల చక్రవర్తి, జిల్లా ఉపాధ్యక్షులుగా బద్రి ప్రసాద్, నంద్యాల డివిజన్ అధ్యక్షులు బద్రి వెంకటేష్, ఆళ్లగడ్డ తాలూక అధ్యక్షులు బద్రి వెంకటనారాయణ, రుద్రవరం మండల అధ్యక్షులుగా రామస్వామి, ఉపాధ్యక్షులుగా బ్రహ్మయ్య తదితరులను నియమించారు. మాలమహానాడు నాయకులు, ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బీరువాల బాషా పాల్గొన్నారు.

## ఉరి తాళ్ళు తగిలించుకొని విఆర్‌ఏల నిరసన

**నందికొట్కూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :**



గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ రెండవ రోజు కూడా స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విఆర్‌ఏలు ధర్నా చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం మండల సంఘం అధ్యక్షులు జె,మహేశ్వర్ మాట్లాడుతు గతంలో ప్రతి పక్ష నాయకుడుగా చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్‌ఏల సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న ఇంత వరకు పరిష్కారించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి విఆర్‌ఏలకు పే స్కేల అమలు చేయాలి, అలాగే అర్హత కలిగిన వారికి వి.ఆర్.ఓ. అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలని, నామినిగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఏలుగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమకు ఉరితాళ్ళే శరణ్యమని ఉరితాళ్ళు తగిలించుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర ఏల సంఘం కార్యదర్శి శివన్న, సభ్యులు రంగస్వామి, మహేశ్వరుడు, సుధాకర్, మాధవి, సుజాత, శ్రీనువాసులు పాల్గొన్నారు. ధర్నా చేస్తున్న విఆర్‌ఏలకు పలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## నిజాలను నిగ్గితేలుస్తామంటే.. ప్రభుత్వానికి ఎందుకంత ఉలుకు..!?

– డోన్ జడ్పీటిసి

**బేతంచెర్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ః**



రాష్ట్రంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కళాశాలల తెచ్చినా విషయంపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలకు నిజాలను నిగ్గుతేలుస్తామని ఛలో మెడికల్ కళాశాల ప్రొగ్రామ్ చేపడితే ప్రభుత్వానికి ఎందుకంత ఉలుకు అని డోన్ జడ్పీటిసి రాజ్‌కుమార్, ప్యాపిలి వైసీపీ యూత్‌వింగ్ మండల అధ్యక్షులు వంశీకృష్ణలు అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు వారు విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపుడి అనిత ఎప్పుడివో పాత ఫోటోలు చూపుతూ మెడికల్ కళాశాలలు లేవని చెప్పడం అలాగే ప్రభుత్వ ప్రతినిధులు సైతం అసత్య అరోపణలు చేయడం తగదన్నారు. వీటిపై నిజాలు నిగ్గుతేల్చేందుకు ఛలో మెడికల్ కళాశాల ప్రొగ్రామ్ చేపడితే వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీమంత్రులు కార్యకర్తలను ప్రభుత్వం పోలీసులతో ఎక్కడికక్కడ ఎందుకు అడ్డుకుంటుందని వారు ప్రశ్నించారు. మీరు చేసిన అరోపణలు నిజమైనవి అయితే భయమెందుకని వారు ప్రశ్నించారు. కేవలం ఎక్కడివో పాత ఫోటోలు చూపుతూ అసత్య అరోపణలుచేస్తున్నారన్న విషయం ప్రజలందరు గమనిస్తున్నారని వారన్నారు.రాష్ట్రంలో పేద విద్యార్థులకు అత్యంత తక్కువ ఖర్చుతో వైద్య విద్యను అందించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రంతో మాట్లాడి 17 మెడికల్ కళాశాలలు తెస్తే వాటిని స్వలాభం కోసం నేడు పిపిపి విధానంలోకి తీసుకెళ్తామనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పేద విద్యార్థి మెడికల్ సీటు పొందాలంటే కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఈవిషయాన్ని దృష్టిలో వుంచుకొని నాడు విద్య వైదా్యనికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఇక కేవలం స్వార్థపూరితమైన అలోచనలతో ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి స్వస్తి చెప ్పకపోతే ఉద్యమాలు ఉధృతం అవుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రవేటీకరణ విధానం తప్పు అని చెబుతున్నా ప్రభుత్వం పేడచెవిన పెట్టడం తగదన్నారు. ఇకనైనా ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రైవేటీకరణకు స్వస్తిపలకాలని హితవు పలికారు. డోన్ వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్యాపిలి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

– ఆర్థికసాయం అందించిన మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** మండలంలోని వేంపెంట గ్రామంలో పెరుమాళ్ళ శ్రీకాంత్ గుండెపోటుతో మృతిచెందాడు, విషయం తెలుసుకొని గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ శ్రీకాంత్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. టిడిపిలో శ్రీకాంత్ ఎంతో చురుగ్గా పాల్గొన్నాడని అకస్మిక మరణం బాధకరమని కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సింగపూర్ తెలుగు సమాజం వైస్ ప్రసిడెంట్ టేకూరి నాగేశ్వర్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనాల సత్యరాజు, మాజీ ఎంపిటిసి శివకుమార్, నాయకులు సుబ్బరావు, వినయ్, రత్నాకర్, జీవన్న, ప్రసన్న, సురేష్, కిరణ్ స్వాములు, దాసరి శ్రీకాంత్, సాలన్న పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

– ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కెవి నాజి నాయక్



**కొత్తపల్లె, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** గిరిజన గూడెంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న గిరిజన విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కెవి నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని శివపురం గ్రామ పంచాయితీలో ఉన్న శివపురం చెంచుగూడెంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీచేశారు. ముందుగాపాఠశాల పరిసరాలను తరగతి గదులను, మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం గిరిజనుల విద్య కోసం గిరిజన చిన్నారులకు అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా గిరిజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వీరన్న, ఐటిడిఏ ఉపాధిహామి ఏపీవో రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుంకేసుల రిజర్వాయర్ సైట్ ఇంజనీర్ అదృశ్యం

– గూడూరు పి.ఎస్‌లో ఫిర్యాదు



**గూడూరు,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ః** కర్నూలు మండలం సుంకేసుల రిజర్వాయర్‌లో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మాదినేని విజయకమార్ (27) అదృశ్యమయ్యాడు.ఇతను గత గత రెండు రోజుల నుంచి కనపడడం లేదని ఇంజనీర్ మేనమామ ఎం.నాగేశ్వరరావు శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన విజయకుమార్‌ది స్వంత వూరు నెల్లూరు జిల్లా గండ్ల వీడు గ్రామానికి చెందిన వాడన్నారు. గత రెండు రోజుల నుంచి ఇంజనీర్ విజయకుమార్‌కు సంబందించిన మొబైల్ ఫోన్ నెంబర్ 9502706748 స్విచ్ ఆఫ్ అయి ్యందని ఫిర్యాదు దారుడు స్థానిక పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు గూడూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన ఇంజనీర్ గురించి అచూకి తెలిసిన వారు గూడూరు ఎస్.ఐ మొబైల్ నెంబర్ 9121101072 కు ఫోన్ చేయాలన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలను ఇవ్వాలి

: సిఐటియు డివిజన్ నాయకులు నారాయణస్వామి



**చిప్పగిరి, సెప్టెంబర్, 19, ప్రభాతవార్త :** గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికుల గా విధులు నిర్వహిస్తున్న వారికి పెండింగ్ లో ఉన్న వేతనాలు సకాలంలో అందివ్వాలని సిఐటియు డివిజన్ నాయకులు కెపి నారాయణస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు డివిజన్ నాయకులు కే పి నారాయణస్వామి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు అందరూ కూడా మా సమస్యలు తీర్చాలని ఎంపీడీవో కార్యాలయం కొచ్చి పరిపాలన అధికారి శ్రీనివాసులకు వినతిపత్రమును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవద్దని, వారికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి, వారికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. అలాగే వారికి పనిముట్లు, జీతాలు పెంచాలని కుటుంబ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రామాంజనేయులు, హనుమంతు, గోవిందు, చిన్న గోవిందప్ప, నాగన్న, పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతహిసేవస్వచ్ఛఅంద్రా స్వర్ణాంద్రా



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఈఓ ప్రకాశ్‌నాయడు నేతృత్వంలో స్వచ్ఛతమిసేవ స్వచ్ఛఅంద్రా, స్వచ్ఛసర్ణాంద్రా కార్యక్రము చేపట్టారు. ఈసందర్భము కాలేజి లోపల బయట చెత్త చెదారము తొలగించి శుబ్రము చేశారు అనంతరము విద్యార్థులు, అదికారులు ప్రతిజ్ఞ చేశారు.

## వెలుగోడు ఉపాధ్యాయురాలుకు డాక్టరేట్



**వెలుగోడు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న శ్రీమతి షహానాజ్‌బేగం కు గణితంలో పిహెచ్‌డీ పట్టా పొందడం పట్ల ప్రధానోపాధ్యాయులు పి.మాలిక్‌ఖాన్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహ కోశాధికారిఏ.కృష్ణార్జునరెడ్డి మరియు ఉపాధ్యాయులు ఆమెకు అభినంధనలు తెలిపారు. ప్రొఫెసర్ డా.శ్రీనివాసరెడ్డి గైడెన్స్‌లో యోగివేమన విశ్వ విద్యాలయం నుండి గణితంలో ఎఫెక్ట్ ఆప్ విస్కోసిటీ యాక్టివేషన్ ఎనర్జీ ఆన్ కన్వెక్టివ్ హిట్ ట్రాన్స్ఫర్ ఆఫ్ నానో ఫ్లూయిడ్స్ అనే అంశంపై పరిశోధనలు చేసి నందుకుగాను ఆమెకు పీహెచ్‌డీ రావడంపై వారు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొయినుద్దీన్, లక్ష్మినరసింహమ్మలు, జగదీశ్వరీ, అపస్ నాయకులు నాగసుబ్బ నాయక్, పార్థసారధిరెడ్డి, వెంటకేశ్వర్లు పాల్గొన్నారు.

## చెత్త సేకరణను పరిశీలించిన అధికారి



**మిడుతూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో డివిజినల్ లెవెల్ అభివృద్ధి అధికారి అన్వారాబేగం సంధర్శించి అక్కడ జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం సచివాలయంలో పంచాయితీ కార్యదర్శిలకు సిబ్బందికి వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ తలముడిపి, రోళ్ళపాడు గ్రామాలలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి మామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించి అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.

## బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు....

– ఉబికి వస్తున్న నీటిని చూసేందుకు ఎగబడుతున్న ప్రజలు



**దేవనకొండ, సెప్టెంబరు 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన భూసల నాగరాజు పొలంలో బోరును ఏర్పాటు చేసుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి బోరు యొక్క కేసిన్ పైపు నుంచి నీరు పైకి ఉబికి వస్తున్నాయి. అధిక వర్షాలు కురవడం, పక్కనే చెరువు ఉండడంతో, చెరువుకు హెచ్ఎన్ఎస్ నీరు విడుదల కావడంతో బోరులో నీటిజల అధికమయ్యింది. దీంతో బోరు కేసిన్ పైపు నుంచి పైకి నీరు ఉబికి వస్తుండడంతో ఈ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు.

## దుర్వేసిలో అనుమానిత డెంగ్యూ కేసు నమోదు

– గ్రామాన్ని సందర్శించిన వైద్య సిబ్బంది



**గడివేముల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ;** మండలం లోని దుర్వేసి గ్రామంలో పల్లపు సునీత అనే యువతికి డెంగ్యూ అనుమానిత కేసు నమోదయ్యింది. ఈ మేరకు శుక్రవారం సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, గడివేముల వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. పైరథమ్ మందును 50 ఇళ్లల్లో స్ప్రే చేయించారు. గ్రామంలో ఫాగింగ్ చేయించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు ఇళ్ల వద్ద నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలన్నారు. దోమకాటు ప్రమాదకరమని, దోమకాటు ఎవరూ గురికావొద్దన్నారు. ప్రజలు ఇళ్లల్లో ఎక్కువ రోజులు నీటితొట్టెలు, డ్రమ్ముల్లో నీటిని నిల్వ ఉంచుకోరాదన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ప్రతి శు క్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రంలో హెల్త్ సూపర్‌వైజర్ మనోహర్, సీఎచ్‌వో మనీమార్గరేట్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో వంతెన

: రాయ నగర్ కాలనీలో సమస్య పరిష్కారం.



**ఆదోని, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో రాయ నగర్ కాలనీలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి మరియు ఆదోని మాజీ టిడిపి ఇంచార్జ్ పర్యటించారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా ఈ కాలనీలో ప్రజలకు భైర్భూమి వెళ్లడానికి బ్రిడ్జి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మహిళలు ఇబ్బందులను తెలుసుకొని తమ సొంత నిధులతో లక్ష రూపాయలు వ్యయంతో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు కాలనీవాసులు గుడిసె ఆది కృష్ణమ్మకు కాలనీ వాసులు మరియు మహిళలు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. టిడిపి నాయకులు ఆమోస్, రాణి, సంయుక్త, మాజీ ఎంపీపీ మురళి, కలుబావి మల్లి బైచిగేరి ఓంకార్, మండగిరి బాబురావు, సాదిక్ వలి, దేవేంద్ర, హనుమంతు, ఆంజనేయులు, భరత్, విజయ్, చిట్టి, లక్ష్మీ నారాయణ, వెంకటనారాయణ, నాగరాజ్, అంజి, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డాక్టర్ రంగస్వామికి ఘనంగా సన్మానం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** వెల్దుర్తి సిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తూ ఆదోని ఏరియా ఆసుపత్రికి బదిలీపై వెళ్తున్న డాక ్టర్.చిన్నరంగస్వామిని శుక్రవారం వెల్దుర్తి సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు,వైద్యసిబ్బంది ఘనంగా సనా ్మనించారు.ఆయన రోగులకు చేసిన సేవలను వారు కొనియాడారు.రోగుల పట ్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాడన్నారు.అనంతరం ఆయనకు వారు శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.రాజశేఖర్, డాక్టర్.అలీసాహెబ్, డాక ్టర్.సోమశంకరవర ప్రసాద్, డాక్టర్.భానుమంజీర, డాక్టర్.సాహిత్యజయరాం,డాక్టర్ శ్రీవాణి, డాక్టర్.తులసిబాయి, వైద ్యసిబ్బంది, సెక్యూరిటీగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఉత్తమ అవార్డును పొందిన కోసిగి శివానందలహరి..

: ఉత్తమ ఉపన్యాసకి అవార్డుతో సత్కారం..



**కోసిగి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** ఇంటికి వెలుగు ఆడపిల్లలు అనే రీతిలో ఎక్కడ ఉన్న ఏ రాష్ట్రంలో ఉన్నా ఆడపిల్లలు తమ తల్లిదండ్రుల పేరును నిలబెట్టేలా ఉంటూ ఉత్తమ అవార్డ ులతో తల్లిదండ్రులకు తాను పుట్టిన గడ్డకు ప్రత్యేక పేరును తీసుకురావడంతో ఆ తల్లిదండ్రులకు, ఆ గ్రామ వాసులకు ఎనలేని ఆనందాలను చూపించాయి.. ఇందులో భాగంగానే కోసిగికి చెందిన ఎస్‌పి.రాజమౌళి అనే ఉపాధ్యాయుడి కుమార్తె శివానందలహరి కర్ణాటక రాష్ట్రంలో లింగసూగురు నగర్‌లో ఉత్తమ ఉపన్యాసక అవార్డును కైవసం చేసుకుంది.. వివరాలను పరిశీలిస్తే..కోసిగి గ్రామానికి చెందిన రాజమౌళి, శైలజాల దంపతుల రెండో కుమార్తె కోసిగిలోనే ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఆరో తరగతి నుండి పది వరకు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి ర్యాంకును సాధించింది.. అలాగే కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపి రెసిడెన్షియల్‌లో ఇంటర్ తిరుపతిలోని వెంకటేశ్వర ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బిఏ ఎంఎస్‌ను చేసి ఆయుర్వేదంలో ఎండి చేసి ప్రస్తుతం కర్నాటకలోని రాయచూర్ జిల్లా లింగసూగురు మెడికల్ కాలేజిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తోంది.. కాగా ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రథమంగా రావడంతో పాటు లింగసూగురులోని కేసరట్టిలో స్వామి వివేకనంద ఆయుర్వేద వైద్య కళాశాలలో, ఆసుపత్రిలో నిస్వార్థ సేవలను అందించడంతో అందుకు కర్ణాటక రాష్ట్రంలో ఉత్తమ సేవా, ఉత్తమ ఉపన్యాస అవార్డుతో సత్కరించింది..దీంతో కోసిగిలో తల్లిదండ్రులు, గ్రామవాసులు సంతోషం వ్యక్తం చేసారు..ఎక్కడున్న బిడ్డలు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తారని శివానందలహరి ద్వారా తెలుస్తోంది.

## మానవహక్కులపై అవగాహన కార్యక్రమం

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః**



మానవ హక్కులు ఎలా వినియోగించుకోవాలి అనే విషయంపై సమాజంలో అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు బాల్యవివాహాలు అరికంటే దిశగా నావంతు ప్రయత్నంచేస్తానని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అఫ్ ఇండియా వారు నియమించిన ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి షేక్ మగ్బూల్ బాషా అన్నారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత ్సరాలుగా జర్నలిస్టుగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రజల దృష్టికీ తీసుకెల్లి సమస్యలుపరిష్కరించేవిధంగా ప్రయత్నాలుచేసి ఎనో ్న సామాజిక కార్యక్రమాలు చేశాను ఇప్పటిదాక నా జీవితంలో ఎటువంటి మచ్చ లేకుండా బ్రతికిన నన్ను గుర్తించి నాకు అప్పగించిన బాధ్యతను మరింత సేవా కార్య క్రమాల్లో చూపిస్తానని అసలు మానవ హక్కులు అంటే ఏమిటి, మానవులు హక్కులు ఎలా వినియోగించుకోవాలనే విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# ఎల్లార్ధి శ్రీ షాషావలి, షేక్షావలి దర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం

**: మంత్రి తనయుడు ఎన్ఎండీ ఫిరోజ్ – మాజీ మంత్రి కె.ఈ.ప్రభాకర్, మైనార్టీ శాఖ**
**– ఉరుసు ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**



**ఆలూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి గ్రామంలో వెలిసిన శ్రీ షాషావలి, షేక్షావలి దర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ మంత్రి కె.ఈ.ప్రభాకర్, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తనయుడు ఎన్ఎండీ ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో వెలిసిన హజరత్ షాషావలి, షేక్షావలి ఉరుసు మహోత్సవాల సందర్భంగా హొళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందగౌడ్, తేదేపా యువ నాయకులు ఈడిగ రాజేంద్రగౌడ్, ఈడిగ భువనేశ్వర్‌గౌడ్ ఆహ్వానం మేరకు ఎల్లార్తి షాషావలి, షేక్షావలి దర్గాలను వారు సందర్శించారు. జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి శ్రీమతి పర్విన్, దర్గా కమిటీ సభ్యులు మనియార్ ఖలీల్ అహ్మద్‌లతో కలిసి కేఈ ప్రభాకర్, ఫిరోజ్‌లు పవిత్ర సాదార్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రం కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదేశాల మేరకు ఎల్లార్తి దర్గాకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్గా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా దర్గాలో ఉరుసు సందర్భంగా దర్గాలో రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లీం సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. అంతకముందు బస్టాండులో కేఈ ప్రభాకర్, ఫిరోజ్‌లకు గజమాలతో పార్టీ నాయకులు సన్మానించారు. తేదేపా నాయకులు వీరన్నగౌడ్, దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, పంపాపతి, దిడ్డి వెంకటేష్, కురువ దర్గన్న, సాబీర్‌ఖాన్, కురువ బందప్ప, మాల లింగప్ప, మల్లయ్య, వన్నూరువలి, వసీంబాషా, వక్ ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.



## క్రీడాకారులకు ఉచితంగా దుస్తులు పంపిణీ



**పగిడ్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** రెండు సంవత్సరాలుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు నందికొట్కూరు మార్కెట్టుయార్డు మాజీ డైరెక్టర్ పాలూరి వెంకటేశ్వర్లు ఉచితంగా పంపిణీ చేయడం అభినంద నీయమనీ జెడ్పీ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం పెరుమాళ్ళ మోహన్‌దాసు అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో 30మంది క్రీడాకారులకు రూ.18,000లు విలువచేసే క్రీడాదుస్తులు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగేంద్రకుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సోషియల్‌టీచర్ శంషీర్‌ఖాన్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు పాలూరి వెంకటేశ్వర్లు ఉచితంగా అందజేస్తూ హర్షనీయమన్నారు. విజ్ఞఅసోషియేషన్ ఉపాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ " సొంతలాభం కొంతమానుకొని పొరుగువాడికి సహాయాపడవోయ్" అన్న చందంగా ఒకవైపు రాజకీయం, మరోకవైపు రియల్‌ఎస్టేట్ చేస్తూ వచ్చిన ఆదాయంలో పాలురి వెంకటేశ్వర్లు సేవాదృకృథంతో సహాయం చేస్తూవస్తున్నారన్నారు. వచ్చే సంవత్సరం క్రీడాకారులకు ఉచితంగా క్రీడాదుస్తులు పంపిణీ చేస్తాననీ పాలూరి వెంకటేశ్వర్లు ప్రకటించడంతో క్రీడాశ్రీ పీతాంబరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ఎం, క్రీడాశ్రీ ఆధ్వర్యంలో పాలూరి వెంకటేశ్వర్లుకు దుశ్శాలువాకప్పి పూలమాలతో సన్మానం చేశారు. సోషియల్ అసిస్టెంట్ శంషీర్‌ఖాన్, నబీసాహెబ్, ఇంగ్లీషు అసిస్టెంట్ అరుణ, హింది పండిట్ దిల్షత్ ఉనీ స్నిషా, పీతాంబరెడ్డి పాల్గొన్నారు.

## నాయకులము కాదు మీకు సేవకులం

**: నంద్యాలో సేవాపక్షోత్సవంలో వీధులు శుభ్రం**



**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి :** బిజెపి పార్టిలో కొనసాగే ప్రతి వ్యక్తి నాయకులు కాదు సేవకులమని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అబిరుచి మధు అన్నారు. సేవాపక్షోత్సవంలో బాగంగా నంద్యాల ఒకటవ పట్టణంలోని మహానందీశ్వరస్వామిగుడిలోపల, బయట బిజెపి జిల్లా అధ్యక్షులు అబిరుచి మధు నేతృత్వంలో మురికిని తొలగించి నీటితో శుభ్రము చేశారు. ప్రదానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భముగా బిజెపి సేవాపక్షోత్స వాల్లోబాగంగా మూడవ రోజు నంద్యాల పట్టణంలో స్వచ్చబారత్ కార్యక్రమము చేపట్టారు. అయన మాట్లాడుతూ బిజెపి పార్టిలో పని చేసే వ్యక్తులు నాయకులు కాదని మేము అంత ప్రజలకు సేవ చేసే సేవకులము మాత్రమే అన్నారు. పర్యావరణ పరిరక్షణ ,శుబ్రత చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలయం లోపలి ప్రాంగణము మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను తొల గించి దేవస్థానము పరిసరాలను శుబ్రంగా ఉంచామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన జియస్‌టి గురించి మాట్లా డుతూ జిఎస్టి 2.0 సంస్కరనలు బారత దేశాన్ని నూతన అబివృద్ది దిశ లోకి తీసు కెళ్లతున్నాయని పేదల మరియు మద్యతరగతి ప్రజలకు విస్తృతంగా మేలు చేస్తాయని అన్నారు. గ్రామ స్థాయి వరకు జిఎస్టి2.0 నిర్ణయానికి మద్దత్తు తెలిపిన మొట్టమొదటి రాష్ట్ర ఎపి అని తెలిపారు. రాష్ట్ర అదాయం తగ్గుతున్నా ప్రజాస్వామ్యప్రయోజనాల కొరకు కూటమి ప్రభుత్వం నిలబడిందన్నారు.

## నరసాపురంలో వైద్యశిబిరం



**రుద్రవరం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని నరసాపురం గ్రామంలో డెంగ్యూ నివారణ చర్యల్లో భాగంగా శుక్రవారం గ్రామంలోని ఆలమూరు రోడ్ ఎస్‌సికాలనీలో వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న 14మందికి చికిత్సలు అందించి ఒక జ్వరం కేసు రాగా మలేరియా ఆర్‌డిటి పరీక్ష నిర్వహించగా నెగిటివ్ రావడంతో వెంటనే కాలనీలో యాంటి ల్వార్వా మెజర్స్, అబేట్‌ను స్ప్రే చేయించారు. చుట్టుప్రక్కల 55 ఇండ్ల యందు ఫైరత్రమ్ స్ప్రే చేయించారు. ఫీవర్ సర్వే కూడ చేయించారు. ఎలాంటి జ్వరం కేసులు లేవని తేల్చారు. ఇదిలా ఉండగా నరసాపురంలోని ఎస్‌కాలనీకి చెందిన తుడుం కొండమ్మకు జ్వరంగాగా ఈనెల 12న, 13న నరసాపురం పిహెచ్‌సిలో చికిత్స పొందారు. ఈనెల 14న నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అడ్మిట్ అయి వారు పరీక్షలు నిర్వహించగా టైఫాయిడ్, డెంగ్యూ అని తేలడంతో వైద్యసేవలు పొంది ఈనెల 18న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. డెంగ్యూ, టైఫాయిడ్ రావడంతో వైద్యాధికారులు స్పందిం చి గ్రామంలోని ఎస్‌సికాలనీలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించారు. ఆళ్లగడ్డ సబ్‌యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, ఎంపిహెచ్ఇఓ నాగప్రసాద్, సూపర్‌వైజర్ భూలక్ష్మి, యంహెల్‌హెచ్‌పి నిరీక్షణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ, గ్రీన్ అంబాసిడర్స్ పారిశుద్ధ్యపనులు చేపట్టారు. బ్లీచింగ్,సున్నం పొడర్‌ను అపరిశుభ్ర పదేశాల్లో చల్లించారు. గ్రామంలోని ఎస్‌సికాలనీని రుద్రవరం ఎంపిడిఓ సుబ్రమణ్యం తనిఖీ చేశారు.

## చలో ఆదోని మెడికల్ కాలేజ్‌లో గళం విప్పిన ప్రజలు

**– ఆలూరు నుంచి భారీగా బైక్ ర్యాలీతో ఆదోని మెడికల్ కళాశాల నిరసన విజయవంతం**

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :**



వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పిలుపుమేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదోనిలో బైచికేరి,అరికెల్ వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువజనవిభాగం, విద్యార్థి విభాగముల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ,యువనేత బుసినే చంద్రశేఖర్ మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పేద విద్యార్థులకు మంచి జరిగే విధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రారంభించా రన్నారు. కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉండే మెడికల్ కళాశాలకు పిపిపి విధానాన్ని తెచ్చారన్నారు. పిపిపి విధానం ద్వారా నిరుపేద విద్యార్థులకు మంచిజరుగదని తెలిసి మెడికల్ కళాశాలల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మేలుచేసింది వైఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి తప్ప ఇంకెవరు చేయలేదన్నారు. పిపిపి విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాడుతూనే ఉంటామని బుసినేచంద్రశేఖర్ తెలిపారు. ఆదోని మాజీ ఎంఎల్ఏ సాయిప్రసాద ్‌రెడ్డి, రాష్ట్ర మహిళ్ళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వి.విజయమనోహరి, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టారేణుక, పత్తికొండ మాజీ ఎంఎల్ఏ కంగాటిశ్రీదేవి, రాష్ట్రయువ జన విభాగం వైస్ ప్రెసిడెంట్ బుట్టాప్రతుల్, కర్నూలు జిల్లా యువజనవిభాగఅధ్యక్షులు శివారెడ్డి, కర్నూలు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు ప్రశాంత్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన వైకాపానాయకులు, బివిఆర్ పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకే ఉల్లాస్



**తుగ్గలి,సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** సంపూర్ణ అక్షరాస్యతను సాధించేం దుకు ఉల్లాస్ కార్య క్రమం తోడ్పడు తుందని ఎంపిడివో విశ్వ మోహన్, ఎపిఎం రాధాకృష్ణ, ఎంఈవో రమా వెంకటేవ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మొదటి రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. భాగంగా వారు మాట్లాడుతు 15 ఏళ్ళు పై బడిన నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పేందుకు ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కర్నూలు జిల్లాలోనే తుగ్గలి మండలం అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉందని. నిరక్షరాస్యులకు చదవు చెప్పేందుకు మండలం లో దాదాపు 320 మంది వాలెంటీర్లను గుర్తించి ఒక్కొక్క వాలంటరీ 10 మందికి చదువు చెప్పినట్లు అయితే అక్షరాస్యతలో తుగ్గలి మండలం ఉన్నత స్థానానికి చేరుతుందన్నారు. దీంతో సంపూర్ణ అక్షరాస్యతతో తీర్చిదిద్దాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజలు వేలిముద్రలు వేయకుండా చదువు నేర్చుకొని చైతన్యవంతులు కావాలని తెలిపారు. ప్రతాప్, వెలుగు సీసీలు వీఏఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులపై దాడి హేయమైన చర్య

**– విద్యార్థులపై పోలీసు లాఠీచార్జిని, దాడిని ఖండించిన విద్యార్థి సంఘాలు**
**– విద్యార్థి సంఘాలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**
**– డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్**




**ఆలూరు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త;** ఆదోని మెడికల్ కాలేజ్ ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వమే నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తున్న వారిని పోలీసులు దాడులు చేసి, అరెస్టు చేయడం తగదని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆలూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద డీవైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్ అధ్యక్షతన పోలీసుల లాఠీచార్జి, దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్ పేరుతో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి అప్పజెప్పేందుకు కంకణం కట్టుకుందన్నారు. ఆదోని మెడికల్ కాలేజీ ప్రైవేట్ వారి చేతిలోకి వెళ్తే ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ తదితర నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందకుండా పోయే పరిస్థితి నెలకొంటుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో విద్యార్థి సంఘం నాయకులపై దాడి చేయడం సరికాదన్నారు. లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులను గాయపరిచిన ఎస్ఐలు డాక్టర్ నాయక్, రామాంజనేయులపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు సుధాకర్, ఆప ్ రవి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బసవరాజు, ఉపాధ్యక్షులు సురేష్‌వర్మ, శ్రీరామ్, సహాయ కార్యదర్శులు మణి, నాయకులు దాకే నాయక్, లోకనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కొడితే కఠినచర్యలు



**చాగలమర్రి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** పాఠశాలలలో విద్యార్థులను దండించడం కోసం కొడితే కఠినచర్యలు తప్పవని నంద్యాలజిల్లా డిప్యూటీ డిఇఓ శంకరవరప్రసాద్ హెచ్చరించారు. చాగలమర్రి పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి ఆలీఅక్బర్‌పై విచక్షణా రహితంగా ఓ ఉపాధ్యాయిని దాడి చేయడంతో నంద్యాల డిప్యూటీ డిఇఓ శుక్రవారం విచారణ చేపట్టారు. ప్రతి విద్యార్థి ఈనెల 15న జరిగిన ఘటనపై మీకు తెలిసిన పూర్తి సమాచారాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని కొట్టే క్రమంలో చేయి తీశాడన్న కోపంతో ఆగ్రహంతో కొట్టడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ గట్టిచర్యలు తీసుకోవాలని కడప ఆర్‌జెడి తమకు తెలియజేశారన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి కడప ఆర్‌జెడికి, కలెక్టరుకు నివేదిస్తారన్నారు. స్థానికపాఠశాలలో జరిగిన ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయించడం, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నంద్యాల ఎస్‌సి ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికాంత్‌బాబు, కాశన్నలు స్థానిక పాఠశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థిపై దాడి ఘటనపూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామనా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు అనురాధ, నయంతుల్లాలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా యువకుడు మృతి



**ఆస్పరి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బదినేహాళ్ గ్రామనికి చెందిన మున్నా ఆలియాస్ మల్లికార్జు(15) అనే యువకుడు మృతి చెందిన ఘటన చిరుమాన్‌దొడ్డి బస్టాండ్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కౌతాళం మండలం బదినేహాళ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎరుకల మారుతి ఆస్పరి కూరగాయల మార్కెట్లఓ టమోటాలు కొనుగోలు చేసి తన అల్ఫా ప్యాసింజర్ ఆటోలో వేసుకొని గ్రామాలలో తిరుగుతూ వంద రూపాయాలకు నాలుగు కేజాలు చొప్పున అమ్ముకునేవాడని అందులో బాగంగా ఈ రోజు మధ్యాహ్నాం బదినేహాళ్ గ్రామం నుండి ముగ్గురు యువకులు కలిసి ఆస్పరి మార్కుట్‌కు వస్తుండగా ఆటటో ముందు టైరు యాక్సిల్ కట్ కావడంతో ఆటో బోల్తా పడింది. దీంతో అతనికి బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా వారు తెలిపారు.

## ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**కర్నూలు , సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలిరాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలివైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలిఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలిడిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానంలో కొనసాగించి సకాలంలో నోటిఫికేషన్ విడుదల చేయాలివిద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలిప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలిఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట ఆందోళఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాకర్నూలు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కర్నూలు నగరంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. సోమన్న అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి, అభి, అశోక్, నగర నాయకులు,వరుణ్, రామ్ మహీంద్రా, రఘు, మునిస్వామి, అఖిల్, మొహమ్మద్, నూర్,రమేష్, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శిపై చర్య తీసుకోవాలి




**పత్తికొండ, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** స్థానిక వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపించారు. రైతులు తమ పొలాలను మార్ట్‌కేజ్ చేయించుకొని తన అప్పును కట్టినప్పుడు కూడా రైతులు మార్ట్‌కేజ్ క్లోజ్ చేసుకోవడానికి వచ్చిన సమయంలో ఆ రైతుల నుండి ఓటీపీలు పేర్లతో రాకుండా ఓటీపీలు చెప్పకుండా ఇబ్బందులకు గురి చేస్తూన్నాడని రైతులు వాపోతున్నారు. కావున తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సహకార సంఘంలో జరుగుతున్న సంఘటనలపై తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పి



**నంద్యాల,సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాలజిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియాను నూతన ఎస్‌పి సునీల్ షెరాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా కలెక్టరుకు నూతన ఎస్‌పి మొక్కల కుండీని అందజేశారు.

## దెబ్బతిన్న ఉల్లి, బెండ పొలాలను పరిశీలన



**చాగలమర్రి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి,నేలంపాడు, శెట్టివీడు గ్రామాల్లో రైతులు సాగుచేసిన బెండ, ఉల్లి పంటలను ఉద్యాన అధికారి దస్తగిరి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని నేలంపాడు గ్రామంలో వరదనీటితో దెబ్బతిన్న బెండపంటను పరిశీలించారు. అలాగే మండలంలోని పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాల్లో రైతులు సాగుచేసిన ఉల్లిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి దస్తగిరి మాట్లాడుతూ ఆళ్లగడ్డ డివిజన్‌పరిధిలోని 450 హెక్టార్లలో ఉల్లి సాగులో ఉందన్నారు. 40నుంచి 50హెక్టార్లలో అక్టోబర్ మొదటి వారంలో కోతకు సిద్దంగా ఉందన్నారు. కొంతమంది రైతులు తొందరపాటుతో త్వరితగతిన కోయడం వల్ల నష్టం వస్తుందన్నారు.అలాగే తుఫాన్ ప్రభావంతో ఆకుమచ్చతెగులు నివారణకు చర్యలను రైతులకు వివరించారు. రైతుసేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## టీకాతోనే గాలికుంటు వ్యాధి నివారణ..



**కందుకూరు(కోసిగి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** పశువుల్లో వ్యాపించే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలతోనే సాధ్యముతుందని పశు సంవర్ధక లైవ్‌స్టాక్ అసిస్టెంట్ స్వరాజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కందుకూరు పశువైద్యశాల ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు సంబందించిన పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలను వేసారు. గ్రామంలో నాలుగు నెలలు వయస్సు పైబడి ఉన్న అన్ని పశువులకు సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 15 వరకు నెల రోజుల పాటు ఉచితంగా పశువులకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పాడిపశువుల్లో సోకే అతి ప్రమాదకరమైన వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ఒకటన్నారు. ఈ వ్యాధి బారిన పడిన పశువుల్లో నాలుక మీద బొబ్బలు రావడం, కాలిగిట్టల మధ్య పుండ్లు ఎర్పడి సరిగా నడవలేక పోవడం, సరిగా మేత తినలేక నీరసించి పాలు దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి తీవ్రత పెరిగితే పశువులు మృత్యువాత పడు తాయన్నారు. టీకాలు వేసిన పశువుల్లో మొదటి రెండు లేక మూడు రోజులు పాలదిగుబడి తగ్గి మళ్లి పెరుగుతుందన్నారు. రైతులు ఆందోలన చెందడం, అపోహాలు చెందరాదన్నారు. ఈ అవకాశాన్ని పశువుల రైతులందరూ సద్వినియోగం చేసుకుని పశువులకు టీకాలు చేయించాలని కోరారు.

## ఫైరింగ్ విభాగంలో మొదటిస్థానం కైవసం చేసుకున్న ఎండి నాగరాజు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 19, ప్రభాతవార్తః** క్లస్టర్ యూనివర్సిటి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బికాం థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఎండి నాగరాజు న్యూఢిల్లీలో నిర్వహించిన థల్ సైనిక్ క్యాంపులో పాల్గొని ఫైరింగ్ విభాగంలో మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి మాట్లాడుతూ నాగరాజు విజయం కళాశాలకు ఎంతో గర్వకారణమని ఈసందర్భంగా నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఎన్‌సిసి ఆఫీసర్ డా.కామల్లీ నాయక్, డా.డి నాగన్న, ఇతర అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి విద్యార్థి నాగరాజును ఊరేగింపుతో ఘనంగా సత్కరించారు. కృష్ణగిరికి చెందిన ఆటోడ్రైవర్ ఎండి అంజనయ్య కుమారుడు నాగరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతూ ఎన్‌సిసి కాడెట్‌గా కొనసాగుతూ పలు రాష్ట్ర జాతీయస్థాయిలో నిర్వహింపబడిన క్యాంపులో పాల్గొని బహుమతులను అందుకున్నాడు. జిల్లా ఎన్‌సిసి అధికారులు నాగరాజును అభినందించారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణి



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి టీ.బి.ముక్తీ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా క్షయ నివారణాధికారి డా.ఎం.శారదబాయి ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కాలేజి అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, నిక్షయ్ మిత్రాగా నమోదు చేసుకొని 20 మందికి ఆరు నెలలకు సంభంధించి పౌష్టికామార కిట్లను మొదటి విడతగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శారదబాయి మాట్లాడుతు ఇంకా జిల్లాలో దాదాపు 700 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, కావున దాతలు, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు ఎన్‌జివో, విద్యాసంస్థలు, ఉద్యోగులు స్వచ్చంధంగా ముందుకు వచ్చి నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకొని క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొని ఒకరికి నెలకు రూ.500లు విలువ చేసే పోషకామార కిట్లను ఆరు నెలల పాటు ఇచ్చి క్షయ నివారణలో భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు. డిఎన్ఎంఒ డా.టి.తేజశ్వని, పిపిఎంఎన్ నాగార్జునరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకడబూరు సొసైటీకి 2.10 కోట్లు రుణాలు మంజూరు

**: సొసైటీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : సొసైటీ చైర్మన్ తలారి ఆంజనేయులు**



**పెదకడబూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** పెద్దకడబూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కి రెండు కోట్ల పదిలక్షల వ్యవసాయ రుణాలు మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ తలారి ఆంజనేయులు శుక్రవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు దీర్ఘకాలిక రుణాలు 2 కోట్లు , క్రాప్ రుణాలు 10 లక్షలు మొత్తం 2.10 కోట్లు మంజూరు అయ్యాయని సొసైటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు రుణాలు కావలసిన రైతులు తమ వ్యవసాయ పాస్ పుస్తకము ఆధార్ కార్డు తీసుకొని సొసైటీ సీఈవో మురళీధర్ రెడ్డిని కలవాలన్నారు అర్హులైన ప్రతి రైతుకు వ్యవసాయ రుణాలు అందిస్తామన్నారు రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. సొసైటీ సీఈఓ మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆదివారమే మహాలయ అమావాస్య

**– వారణాసి గోపిశర్మ**

**రుద్రవరం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త**

ఆదివారమే మహాలయ అమవాస్య అని వారణాసిగోపిశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మహాలయ అమావాస్య శనివారం రాత్రి 12గంటల నుంచి ఆదివారం రాత్రి 12గంటల వరకు ఉంటుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాలల్లో మహాలయ అమావ్యాస్యను నిర్వహించుకునే వారు ఆదివారమే మహాలయ అమావాస్యను చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పెద్దకొట్టాలో ఇరువర్గా మధ్య ఘర్షణ

**: కత్తుల, కర్రలతో దాడి : ఇరువర్గాలకు గాయాలు : పెట్రోలు పోసి ఇంటికి నిప్పు**



**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి మధ్య గురువారం అర్ధరాత్రి ఘర్షన చోటు చేసుకుంది. అనుమానము పెనుబూతముగా మారడముతో గత 20 రోజుల నుండి అక్కడ వివాదము చెలరేగుతుంది. గ్రామానికి చెందిన గత 20 రోజుల క్రితము వివాహేతర సంబందము ఉందని ఒక వ్యక్తి చెట్టుకు కట్టి వేసి చిదక బాదారు. అనంతరము గ్రామంలోని పెద్దల సమక్షంలో పంచాయితీ చేసి నిందితుడుగా చెప్పడుతున్న వ్యక్తి గ్రామం నుండి బయటకు పంపారు. అయితే గత రాత్రి బయటకు పంపిన వ్యక్తి చెందిన కుమారుడి జన్మదినము కావడముతో అతని తిరిగి గ్రామంలోకి చేరుకున్నారు. అనంతరము రాత్రి పొద్దు పోయిన పిదప అవతలి వర్గం వారి ఇంటిపై కర్రలు, కత్తులతో దాడికి వెల్లారని పోలీసులు చెబుతున్నారు.దీనితో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు. అనంతరము ఒక వర్గానికి చెందిన ఇంటిపై పెట్రోలు పోసి నిప్పు అందించారు,ఈదాడిలో ఇరువర్గాకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీనితో నంద్యాల నుండి అగ్నిమాపక యంత్రము వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.ఇరువర్గాల బాదితులు ప్రభుత్వం అసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారము.న

## ఉల్లి టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి




**ఆస్పరి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** ఉల్లి, టమోటా, మిర్చి, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏఐకెఎం జిల్లా నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో రెవెన్యూ కార్యాలయంం వద్ద రైతులతో కలిసి ధర్నా చేసి తహసిల్దార్ రామేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అకాల వర్షాలు, ఎర్రపురుగు కారణంగా పతి పంట తీవ్రంగా దెబ్బతిందని, ఉల్లి,టమోటా పంటలు భాగా పండినప్పటికి మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఎకరా ఉల్లి పంటకు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి వస్తుందని కానీ ప్రస్తుతం మార్కెట్లో కింటాల్ ధర రూ. 200 నుండి 500లకే పరిమితమైందన్నారు. ప్రభుత ం ప్రకటించిన రూ.1200లు ధర సరిపోదని, కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని, కనీసం రూ.3 వేలు చొప్పున మార్క్‌ఫెడ్ ద్వారా నేరుగా కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అంజినయ్య, ఈరన్న, జ్ఞానయ్య, నరసప్ప, ప్రమోదుకుమార్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపిల పరిధి దాటిన.. వైద్యం..!

- మండలంలోని పుట్టగొడుగుల్లా ఆర్ఎంపి చికిత్స కేంద్రాలు
- మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, విషజ్వరాలకు చికిత్స
- ఆర్ఎంపి చికిత్స కేంద్రాల్లో హద్దులు, పట్టించుకోని జిల్లా మండల వైద్యాధికారులు

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** వైద్యులు దేవుళ్ళతో సమానం అయితే కొన్ని ప్రధమచికిత్స కేంద్రాల్లో కొంత మంది ఆర్ఎంపిలు వైద్యపరిజ్ఞానం లేకున్నా చికిత్స చేస్తు ప్రజల ప్రాణాలతో చేలగాటం అడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటూ సీజనల్ వ్యాధులతో పాటు దోమలవల్ల సంక్రమించే డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారీనపడి పల్లెలు మంచం పడుతున్నాయి. ఇదే అదునుగా భావించిన ఆర్ఎంపి వైద్యులు ఎంబిబిఎస్ డాక్టర్ చేయాల్సి వైద్యం చేస్తు ఆర్ఎంపిలు చేలగాటం అడుతున్నారు. మండలవ్యాప్తంగా దాదాపు 30 నుంచి 35 ప్రదమ చికిత్స కేంద్రాలను ఆర్ఎంపిలు ఏర్పాటు చేసుకున్నారు. వీరు ప్రధమచికిత్స తో సరిపెట్టకుండా పరిధిదాటి వైద్యసేవలు అందిస్తున్నారు. ఒకదశలో నిబంధనలకు విరుద్దంగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, రోగాలకు వ్యాక్సి న్లు, హెవి యాంటిబయాటిక్ ఉపయోగిస్తు వైద్యం చేస్తున్నారు. ఇటీవల డిఎంహెచ్ఒకు మండలంలోని సంతజూటూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపి పరుశురాం నాయక్ క్లినిక్, ప్రేమ్ సూర్య మెడికల్ దుకాణంపై ఫిర్యాదు రావడంతో మండల వైద్యధికారులు తనికీలు నిర్వహించి నిబంధనలు పాటించడం లేదని ప్రజలకు అనుమతులు లేని హెవి డ్రగ్స్ వాడుతున్నారని క్లినిక్‌ను తాత్కాలింగా మూసి వేశారు. అయితే ప్రజలు ఫిర్యాదుచేస్తేనే తనిఖీచేస్తారా లేకపోతే చేయరా అని మండల, జిల్లా వైద్యాధిక ారులపై పలువురు దుమ్మెత్తిపోస్తున్నారు. మండలం లోని దాదాపు 30 నుంచి 35 క్లినిక్‌లున్నాయని పరిమితికి మించి అనుమతులు లేకుండా యాంటిబయాటిక్ వాడుతున్నా మండల,




జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడంతో పెద్దఎత్తున ముడుపులు అందుతున్నాయని ప్రజలు చర్చించు కుంటున్నారు. గతంలో సంతజూటూరు గ్రామంలో పలుమార్లు ఆర్ఎంపి వైద్యుడి వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాల జరిగాయి. కానీ మండల, జిల్లా వైద్యాధికారులకు తెలిసిన నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలంటే వైద్యాధికారులకు ఇంత నిర్లక్ష్యమా అంటూ పలువురు వైద్యాధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా వైదా ్యధికారులు మండలం లోని అన్ని ఆర్ఎంపి క్లినిక్‌లపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా వైద్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా వైదా ్యధికారులను

# అశేష జనవాహిని మధ్య.. షేక్షావలి షాషావలి గంధం ఉరుసు

: మహోత్సవంవేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**హోళగుంద, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లారి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి, షాషావలి గంధం మరియు ఉరుసు మహోత్స వం అశేష జనవాహిని మధ్య కోలాహలంగా పీఠాధిపతి నూర్బాబా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అశేష భక్తాదుల మధ్య జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి నూర్బాబా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన హజరత్ షేక్షావలి, షాషావలి దర్గా గంధం మహోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలాల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర రా ష్ట్రాల నుంచి భక్తులు ఈ ఏడాది అధిక సంఖ్యలో పాల్గొన్నరన్నారు. మత సామరస్యానికి చిహ్నంగా ఎల్లార్తి ఉరును ఉత్స వాలు ఈనెల 18 నుండి 20 సెప్టెంబర్ వరకు జరుగుతాయన్నారు. ఈ ఉత్స వాల్లో భాగంగా ఎల్లార్తి కి వచ్చిన భక్తాదులకు ఐదు రోజులపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈ బి జీ గోవింద గౌడ్ రాజేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఎల్లార్తిలో వక్ఫోర్డు అధికారులు వచ్చే భక్తుల కోసం మెరుగైన సేవలు అందించాలని ప్రత్యేకంగా నూర్బాబా కోరారు. మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్, వాష్రూమ్లు నూతనంగా నిర్మించాలని సూచించారు. ఎల్లార్తి గంధం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ యాసీన్ ఖాద్రి సయ్యద్ జిలాని పాష ఖాద్రి ఆదోని సయ్యద్ తాకి ఖాద్రి ఉరవకొండ సయ్యద్ ఇక్బాల్ ఖాద్రి ఆదోని సయ్యద్ ఖాద్రి నిడుగుంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో భారీ బంధ భస్తీ ఏర్పాటు చేశారు అలాగే ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, ఈ బి జీ గోవింద గౌడ్ యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ కర్నూలు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్ దర్గా ఈవో ఇమ్రాన్ ఒక బోర్డు ఇన్స్పెక్టర్ సుహేల్ దర్గా నిర్వాహకుడు షాపూర్ ఖాన్ యువ నాయకుడు దర్గాప్ప,తెలిపారు.



## పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నంద్యాల, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో ఉన్న పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం ఉదయం పరిశీలించారు. జిల్లానూతనంగా ఏర్పడిన నేపథ్యంలో కొంతమంది అధికారులకు ప్రత్యేక కార్యాలయ భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్ మౌలిక వసతుల నిమిత్తం సర్దుబాటు అవకాశాలను పరిశీలించారు. పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ భవనంలో మొత్తం 12గదులు ఉండటంతో ఇతర శాఖలకు కేటాయించే అవకాశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పట్టుపరిశ్రమ అధికారి నగేష్ భవన నిర్మాణ వివరాలను కలెక్టరుకు సమగ్రంగా వివరించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తీర్చండి

: రిలే నిరాహార దీక్ష



**కర్నూలు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే ప్రకటించింది శుక్రవారం నాటి రిలే నిరాహార దీక్షల శిబిరంలో నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలలో సుమారు 52 వేల మంది శాశ్వత ఉద్యోగులు, కాంట్రాక్ట్ , ఒప్పంద కార్మికులు పనిచేయుచున్నారు. గత ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించనందున కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీ తో గెలిపించామని అన్నారు. ప్రస్థుత కూటరు ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినప్పటికీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తీర్చలేదన్నారు. మా సమస్యలను పరిష్కరించడం లో ముందుంటుంది. అని ఆశించిన మాను నిరాశ ఎదురైంది. అనేక సమస్యలు సమస్యలు గానే ఉన్నాయి. పరిష్కంచండి అని విద్యుత్ యాఖమాన్యాలను జేపేసీ తరపున అనేక సార్లు కలసి విన్నవించడం జరిగింది. శుక్రవారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలో 53 మంది ఉద్యోగులు, కార్మికులు, ఒప్పంద కార్మికులు పాల్గొని ఖిదీక్షఖిను దిగ్విజయం" చేశారు. రేపటి దీక్ష లో ఆదోని, ఎమ్మిగనూరు, డోన్ డివిజన్ లలో పని చేస్తున్న ఉద్యోగులు పాల్గొంటారు.కార్యక్రమంలో యం. శివకుమార్, బెళగల్ ఉసేని, పెద్దయ్య, యం. నాగేషులు, రాణి, భాస్కర్, సురేష్, నాగమల్లేశ్వర రావు, కృష్ణయ్య, రామ రాజు, కె. వెంకటేశ్వర్లు ఆనంద్ దేవ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు..



**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 19. ప్రభాతవార్త :**

నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్‌కర్నూలు నగరంలో అక్టోబర్ 3న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## 6 వేల మొక్కల పంపిణీ..

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 19. ప్రభాతవార్త :**

నేడు ఉచితంగా నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్.. అన్ని సచివాలయాల్లో 9 రకాల మొక్కలుకర్నూలు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో కీలక ఘట్టానికి సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా 6 వేల మొక్కలు అందిస్తున్నామని, పచ్చ సుంకేసుల / పెల్టోఫోరమ్, గుల్మోహర్ / ఎర్ర సుంకేసుల, కొండ తంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను అన్ని సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక సచివాలయంలో మొక్కలు పొందవచ్చని, ఒకవేళ అక్కడ మొక్కలు అయిపోతే అశోక్ నగర్ పంప్ హౌస్ లేదా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ఇళ్ళు, బాల్కనీలు, హాస్టళ్ల వంటి భవనాలపై మిద్దె తోటలు పెంచితే నగరపాలక సంస్థ తరఫున బహుమతులు అందజేస్తామని, ఆసక్తి కలిగిన వారు స్థానిక సచివాలయంలో శానిటేషన్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు.

# అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం : ఎంఎల్ఏ బుడ్డా

: ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అలుపెరగని నాయకత్వం
: సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఎంతో మంది నిరుపేదలకు అండా

**ఆత్మకూరు, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పాటుపడి ప్రజల అభివృద్ధి, సంక్షమం కోసం అలుపెరగని నాయకత్వం వహించి ప్రజా శ్రేయోస్సు కోసం ప్రజా ఆదినేతగా ఉంటూ ఆనారోగ్యంతో బాధపడుతూ పేదరికంలో నలుగుతున్న ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద కోట్లాది రూపాయాలు నిధులు ఇచ్చి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచిన శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని చెప్పవచ్చు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతూ నియోజకవర్గంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేస్తూ అలుపెరగని ప్రజానిధిగా నాయకత్వం వహిస్తున్నారు. మరో వైపు శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధిబాటలో నడిపించే విదంగా శ్రీశైలం నియోజకవర్గంను తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ధి చేయాలనదే ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం. పల్లె పండుగ, సుపరిపాలన తొలిఅడుగు, శ్రీశక్తి కార్యక్రమాలతో పెద్దఎత్తున్న నియోజకవర్గ ప్రజలో ఎన్నలేని అభిమానం ప్రజలు చూపించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో తాజా రాజకీయాలను దృష్టిలో ఉంచుకోని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద చల్లె వ్యవహారం మానుకోవడం లేదు. ఇటివలే కాలంలో వెలుగోడు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన కుటుంబంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద చెక్కు ఆర్థిక సహాయం పొంది సోషల్ మీడియాలో వైసిపి పార్టీ నేతల మాటలు నమ్మి తప్పుడు ఆరోపణలు వైరల్ చేశారు. వైసిపి పార్టీ నేతలు కొందరు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి రాజకీయానికి అడుగడుగున అభివృద్ధిపై బురద చల్లడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడుతూ ముఖ్యమంత్రి సహాయ క్రింద ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకు వెళ్తున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి నియోజకవర్గ ప్రజలు ప్రశంస జల్లులు కురిపిస్తున్నారు.



# కిడ్నీ ఇచ్చి 12 ఏళ్ల కుమార్తె ప్రాణాలు నిలబెట్టిన కన్నతల్లి

: రక్తం గ్రూపులు వేరైనా విజయవంతంగా కిడ్నీ మార్పిడి
: శస్త్రచికిత్సల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభించిన కర్నూలు కిమ్స్ హాస్పిటల్...

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** ఆ పాప వయసు కేవలం పన్నెండేళ్లు. అభం శుభం తెలియని, ఆడుతూ పాడుతూ గడిపేసే ఆ వయసులో పాపకు పెద్ద కష్టం వచ్చింది. ఆమెకు కిడ్నీ సమస్య ఏర్పడింది. 2024 అక్టోబర్ నెలలో సహస్ర అనే ఈ బాలిక కాళ్ల వాపులు, ముఖం వాపు, ఆకలి లేకపోవడం లాంటి సమస్యలతో వచ్చింది. తొలుత ఆమెను నంద్యాలలో చూపిస్తే కిడ్నీ వైఫల్యం అని చెప్పారు. అక్కడ మందులతో చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి పంపారు. తన కుమార్తె కష్టం చూసి ఆ తల్లి హృదయం తల్లడిల్లింది. తన కుమార్తె ప్రాణాలు కాపాడుకోవాలని తానే కిడ్నీ ఇచ్చేందుకు ఆమె సిద్ధమయ్యారు. అంతేకాదు.. సాధారణంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేయాలంటే సమీప బంధువులే దానం చేయాలి, అందులోనూ రక్తం గ్రూపు ఒకటే అయి ఉండాలి, ఇంకా అనేక విషయాలు సరిపోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా 12 ఏళ్ల పాపకు దాతగ్రహీతల రక్తంగ్రూపు ఒకటి కాకపోయినా విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి చరిత్ర సృష్టించింది. కిమ్స్ ఆస్పత్రిలో




కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ కె.అనంతరావు ఆమెను క్షుణ్ణంగా పరీక్షించారు. కిడ్నీ బయాప్సీ చేయగా దీర్ఘకాల కిడ్నీ వైఫల్యం ఉందని, అది నయం కాదని తేలింది. తొలుత డయాలసిస్ ప్రారంభించారు. చిన్నవయసు కావడంతో కిడ్నీమార్పిడి చేస్తే దీర్ఘకాలం పాటు బాగుంటుందని భావించారు.కిడ్నీ ఇచ్చేందుకు తల్లి ముందుకొచ్చారు. కానీ, ఇద్దరి రక్తంగ్రూపులు వేర్వేరు. పాపది బి పాజిటివ్ కాగా, తల్లిది ఏబీ పాజిటివ్. ఇలాంటి కేసులు చాలా హైరిస్కుతో కూడుకున్నవి. సాధారణంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లోనే చేస్తారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో పాపకు ప్రత్యేకమైన డీసెన్సిటైజేషన్ ప్రోటోకాల్ అమలుచేశాం. ముందుగా ప్రమాదకరమైన యాంటీ బాడీలను తొలగించడానికి ప్లాస్మా మార్పిడిచేశాం. అలాగే యాంటీబాడీలు కొత్తగా ఉత్పత్తి కాకుండా మందులు వాడాం. శరీరంలో యాంటీబాడీల స్థాయి తగ్గగానే విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేశాం. ఈ వైద్యబృందంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కె.అనంతరావు, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వై.మనోజ్‌కుమార్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ పృథ్వీ, ఎనస్థీషియన్లు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ అఖ్తర్, డాక్టర్ శ్రుతి, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఇందు పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి అనంతరం పాప కిడ్నీ బ్రహ్మాండంగా పనిచేస్తోంది. అత్యాధునిక ప్రొసీజర్లు చేస్తాం: డాక్టర్ సునీల్ సేపూరి, సీఓఓ, కిమ్స్ ఆస్పత్రి ఇకపై ఇలాంటి సంక్లిష్ట శస్త్రచికిత్సల కోసం రాయలసీమ వాసులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ ప్రాంతంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలకు 96 సక్సెస్ రేటుతో కిమ్స్ కర్నూలు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మారింది. అత్యాధునిక ట్రాన్స్‌ప్లాంట్ టెక్నాలజీలను రాయలసీమకు తేవడం మాకు గర్వకారణం. ఈ ప్రాంతంలో కిడ్నీబాధితులు ఎవరూ వేరే ప్రాంతాలకు చికిత్స కోసం వెళ్లాల్సిన అవసరం రాకూడదన్నది మా లక్ష్యం. అత్యాధునికమైన, సురక్షితమైన కిడ్నీ మరియు కాలేయ మార్పిడిలు మన కిమ్స్ కర్నూలులోనే జరుగుతున్నాయి.

# ఎన్టీఆర్ గృహాల సంగతి ఏంటి..?

- ఎన్టీఆర్ గృహనిర్మాణాల బిల్లులు అందక నానా అవస్థలు
- ఎన్టీఆర్ గృహాల బిల్లులు మాటలకే పరిమితమా....?

**తుగ్గలి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అరచేతిలో వైకుంఠాన్ని తలపిస్తోంది. ప్రభుత్వం ప్రజలను ఊహల పల్లకిలో విహారింపజేస్తుందే తప్ప ఆచరణలో విఫలమవుతోంది. 2016–19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో తతుగ్గలి మండలంలో 777 ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయ్యాయి. వాటిలో బేస్ మట్టం లోపు 27, బేస్ మట్టం 103, లెంటల్ లెవెల్ 2, రూఫ్ లెవెల్ 57,ఆర్సీ లెవెల్ 310, పూర్తిత అయిన ఇళ్ళు 268 అయితే గత వైసిపి ప్రభుత్వం ఈ ఇళ్ళకు బిల్లులు నిలిపి వేసింది. దీంతో లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు. చేసేది లేక అప్పులు చేసి కొందరు ఇళ్లు నిర్మించుకోగా మరి కొందరు మధ్యలో నిలిపివేశారు. అప్పులు చేసి ఇళ్ళు నిర్మించుకున్న వారందరూ గత వైసిపి ప్రభుత్వంపై దుమ్మెతి పోశారు. ప్రభుత్వం ఏదైన పథకాన్ని ప్రారంభించిందంటే ఆ పథకం ద్వారా పేదలకు లబ్ది చేకూరుతుంది. ఆ ప్రభుత్వం తరువాత మరో ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా...గత ప్రభుత్వ హాయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మంజూరు ఇళ్ళలో లోటుపాట్లు ఉంటే సరిచేయాలి. ఒక వేళ అనర్హులకు పథకాలు దక్కితే వారికి కోత విధించాలి. 2019లో ఏర్పడిన జగన్ సర్కార్ మాత్రం అందుకు విరుద్దంగా ప్రవర్తించి ఇది వరకు చంద్రబాబు హాయాంలో మంజూరైన ఎన్టీఆర్ గృహాలను టిడిపి సానుభూతిపరులు పొందారన్న అక్కసుతో ఏకంగా ఆ పథకాలపై కక్ష కట్టింది. ఉరిమి ఉరిమి మంగలం మీద పడ్డడట్టు టిడిపి హయం... అనే ఉద్దేశ్యంతో జగన్ సర్కార్ పేదలకు ఇచ్చిన ఇళ్ళపై గురిపెట్టి కక్ష సాధిపులో భాగంగా పేదలకు అందాల్సిన ఇంటి బిల్లులను నిలిపివేసి ఇబ్బందులోకి నెట్టింది. పేదలకు సొంతింటికల నెరవేర్చుట కొరకు ఎన్టీఆర్ గృహాలను అర్హులైన లబ్దిదారులకు మాత్రమే మంజూరు చేసింది. సుమారు రూ.1.50 లక్షలు టిడిపి ప్రభుత్వం ఇస్తుండంతో సొంతింటి కలలు నెరవేర్చుకోవటానికి లబ్దిదారులు ఎతో ఉత్సాహంగా ముందుకు వచ్చి వారికి ఉన్న మట్టిమిద్దెలు, రేకుల షెడ్లును పూరిళ్ళను కూలదోసి పక్కా గృహ నిర్మానాన్ని ప్రారంభించారు. పునాది దశ నుండి స్లాబ్ వరకు నిర్మాణాలు చేపట్టారు. అనంతరం ఎన్నికలు రావడంతో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావడంతో ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో అసంపూర్తిగా ఆగిపోయాయి. అప్పటి నాయకులు బిల్లులు మంజూరు చేయిస్తామని చెప్పటమే కాని వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు దాటిన ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు వేయకుడా మొండి వైఖరి చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు మంజూరు చేస్తామనిచెప్పిన కూటమి ప్రభుత్వం నేటికి అవి మాటలకే పరిమితం అయ్యాయని పలువురు విమర్శిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం అర్ధాంతరంగా తమ గృహాల బిల్లులు నిలిపివేసిందని, ఎన్నో అప్పులు చేసి ఎన్టీఆర్ గృహ నిర్మానాన్ని చేపట్టామని, బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైన జిల్లా అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయి బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్దిదారులు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



**బిల్లుల కోసం ఎదరు చూపులు:**

ఇళ్ళులేని నిరుపేదలకు ప్రభుత్వం పక్కాగృహాలు కేటాయించడంతో ఎగిరి గంతేశారు.సొంతింటి కల నెరవేరుతుందని సంతోషించారు. ఉన్న ఇంటిని కూలగొట్టుకొని ప్రభుత్వంపై నమ్మకంతో నిర్మాణాలు మదలు పెట్టారు. అయితే 2019లో జగన్ సర్కార్ రాకతో వారి ఆశలు అడియాశలు అయ్యాయి. ప్రభుత్వం మారినప్పటి నుంచి బిల్లులు వస్తాయిలే అని లబ్దిదారులు అనుకున్నారు. కాని వారి ఆశలు ఆవిరయ్యాయి. నేటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. అయితే గత ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాల నిర్మాణం చేపట్టారా లేదా అంటూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా విచారణ చేపట్టారే తప్ప బిల్లులు గురించి ఊసే ఎత్తలేదు. ఉన్న ఇంటిని కూల్చుకొని బిల్లుల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్టు

**జూపాడుబంగ్లా, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 80.బన్నూరు గ్రామంలో తన తండ్రి ఆస్తి పంచక పోవడం మరియు తనపై కేసు పెట్టాడనే ఉద్దేశ్యంతో ఈ నెల 17న అర్షపోగు ఎల్లయ్య ఆలియాస్ ఎలిషా తన తండ్రిపై కత్తులతో



హత్యాయతత్నం చేసి రక్తగాయాలు చేశాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కె.మల్లికార్జున తెలిపారు. అతని కోసం గాలిస్తుండంగా శుక్రవారం మధ్యాహ్నం 80.బన్నూరు శివారులో ఉన్న జమ్ములమ్మ గుడి దగ్గర ఉన్న సమాచారం అందడంతో ఎల్లయ్యను అరెస్టు చేసి హత్యాయత్నానికి ఉపయోగించిన రెండు కత్తులను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## వైద్య సేవ ల నాణ్యత పై దృష్టి

: అడిషనల్ డిఎంఈ సూపరింటెండె డాక్టర్ వెంకటేశ్వర్లు



**కర్నూల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

కర్నూలు వైద్య కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం అన్ని విభాగాధిపతులతో సమీక్ష సమావేశం జరిగింది. ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో వైద్య సేవల నాణ్యత, అత్యవసర విభాగం పనితీరు, సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత, పరికరాల వినియోగం, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశాల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అవసరమైన ఔషధాలు, పడకలు, పరీక్షా పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశానికి అడిషనల్ డీఎంఈ ప్రిన్సి పల్ డా. చిట్టి నరసమ్మ, సిఎస్ఆర్ఎంఒ డా. వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అలాగే అన్ని విభాగాల హెచ్‌వోడీలు హాజరయ్యారు.

## అందరికీ న్యాయ సహాయం

**కర్నూలు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి :**



న్యాయ సేవలపై పోటీలు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్ధి, కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బీ లీల వెంకట శేషాద్రి ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలో చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము అనే థీమ్ పై పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ " చట్టం దృష్టిలో అందరికీ న్యాయ సహాయము " అనే ఏకీకృత థీమ్‌తో నేషనల్ ఫోటోగ్రఫీ ఆర్ట్ షోకేస్‌ను ప్రారంభించింది. కావున పౌరుల నుంచి విద్యార్థుల వరకు మరియు న్యాయ వాదులు, ప్యానెల్ న్యాయ వాదులు, ప్యారా లీగల్ వాలెంటీర్ లు ఈ అంశంపై ఫోటోగ్రఫీ, పెయింటింగ్, స్కెచ్ మరియు వీడియోలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.అక్టోబర్ 3 వ తేదీలో గా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలు వారికి క తమ నామినేషన్ లను పంపుకోవాల్సిందిగా తెలిపారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఆర్థికమంత్రి బుగ్గన్న



**బేతంచెర్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుద్రవరం గ్రామానికి చెందిన గౌండ బాలరాజు గోవింద్, చంద్రశేఖర్, దాసరి పుల్లయ్యలతో పాటు ఎంపీటిసి నాగేశ్వర్‌రావు గత నెల జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడడంతో విషయం తెలుసుకున్న మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శు క్రవారం వారి ఇళ్ళవద్దకు వెళ్లి పరామర్శించారు. ఒక్కొక్క బాధితున్ని ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యసేవలు సక్రమంగా అందాయా అని అరాతీశారు. అలాగే వారి కుటుంబ పరిస్థితులను ఆరాతీయడం జరిగింది. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం సహకారం అందిస్తామని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, వైసీపీ సీనియర్‌నాయకుడు బుగ్గన చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, బుగ్గన మన్మోహన్‌రెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి, ఎద్దులన్న,బాలుడు, వేణుగోపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డిలు ఉన్నారు.

## కోసిగి మండలంలో వైసీపీకి భారీ షాక్..

- వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 80 కుటుంబాలు




**మంత్రాలయం, సెప్టెంబరు19, ప్రభాతవార్త;**

కోసిగి మండలంలో వైసీపీలో కీలకంగా ఉన్న పలువురు నాయకులు శుక్రవారం వైసీపీ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. మాజీ సర్పంచ్ గౌల్లా వెంకటేష్, వందగల్ గోవిందు, కురువ కృష్ణ, కురువ సుబ్బయ్య, హరిజన ఉలిగయ్య, భీమా, మైనార్టీ రజ్జు, కురువ లింగన్న, హరిజన వీరేష్, రాఘవేంద్ర, పల్లెపాడు నరసింహా, వెంటకేష్, ఖాసీం, నబిసాబ్, శంకర్, భూంపల్లి సిద్ధప్ప, భీరప్ప, హరిజన ఎల్లప్ప, కంకన్న, రామయ్యతో పాటు 30 కుటుంబాలు వైసీపిని వీడి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ రామకృష్ణరెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. అలాగే కోసిగి మండలం అల్లబండకు చెందిన మొత్తం 50 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. వారికి సొసైటీ చైర్మన్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ పార్టీ సిద్ధాంతాలు మెచ్చి వైసీపిని వీడి టీడీపీలోకి చేరినట్లు వారు తెలిపారు.